11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 37 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 14 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 37 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 14 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## జోగి రమేష్ చెప్తేనే చేశా.!

### జనార్దన్ రావు సంచలన వీడియో రిలీజ్

- నకిలీ మద్యం కేసులో సంచలనం... జోగి రమేష్ చెబితేనే చేశానన్న జనార్దన్ రావు
- మాజీ మంత్రి జోగి రమేష్ చెప్పడంతోనే ఈ పని చేశానని వెల్లడి
- టీడీపీ ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆరోపణ
- జోగి రమేశే సొంత మనుషులతో లీక్ చేయించారని వెల్లడి
- ఇచ్చి సాక్షి మీడియాతో రైడ్ చేయించారని వ్యాఖ్య
- బెయిల్ ఇప్పిస్తానని చెప్పి మోసం చేశారని వీడియోలో ఆవేదన



పెన్ పవర్ డెస్క్:నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టయిన నిందితుడు జనార్ధన్ రావు... మాజీ మంత్రి జోగి రమేశ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జోగి రమేశేనని, ఆయన ఆదేశాల మేరకే తాను నకిలీ మద్యం తయారు చేశానని ఒక వీడియో ద్వారా తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆయన ఆరోపించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.జనార్ధన్ రావు కథనం ప్రకారం, గత ప్రభుత్వ హయాంలోనే తాము నకిలీ మద్యం తయారు చేసినప్పటికీ, ప్రభుత్వం మారడంతో ఆపేశామని తెలిపారు. అయితే, టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేందుకు జోగి రమేశ్ తమను మళ్లీ ప్రోత్సహించారని వెల్లడించారు. "ముందుగా ఇబ్రహీంపట్నంలో ప్లాన్ చేశాం. కానీ, చంద్రబాబుపై బురద జల్లాలంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె సరైన ప్రదేశమని జోగి రమేశ్ చెప్పారు. ఆర్థిక సాయం కూడా చేస్తామని హామీ ఇచ్చారు" అని జనార్ధన్ రావు వివరించారు. ఈ పథకంలో భాగంగా తనను ఆఫ్రికాలోని తన మిత్రుడి వద్దకు పంపించారని పేర్కొన్నారు.అయితే, ఈ వ్యవహారాన్ని బయటపెట్టింది కూడా జోగి రమేశేనని జనార్ధన్ రావు ఆరోపించారు. "ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తన మనుషులతోనే జోగి రమేశ్ లీక్ ఇచ్చారు. రైడ్‌కు ముందురోజు ఇబ్రహీంపట్నంలో సరుకు పెట్టించి, ఆ తర్వాత సాక్షి మీడియాకు సమాచారం ఇచ్చి రైడ్ చేయించారు. అనుకున్నట్లే చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది" అని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## నకిలీ మద్యం కేసులో కీలక మలుపు...

### సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు



- కల్తీ మద్యం దందాపై సర్కార్ ఉక్కుపాదం
- దర్యాప్తు కోసం నలుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు
- సిట్ చీఫ్‌గా ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ నియామకం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు నలుగురు సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక

వివరాలు 2లో..



## సీఆర్డీఏ భవనం ప్రారంభం...

### ప్రతి ఫ్లోరును పరిశీలించిన సీఎం చంద్రబాబు

- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- పనుల పూర్తికి నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అధికారులకు ఆదేశం
- వర్షాలు తగ్గాక పనులు పరుగులు పెట్టించాలని స్పష్టమైన సూచన
- నిధుల కొరత లేదని, ఆర్థిక శాఖతో మాట్లాడతానని హామీ
- సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సమీక్షలో మంత్రులు పెమ్మసాని, నారాయణ, పలువురు ఎమ్మెల్యేలు

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి పనికి నిర్దిష్ట గడువు నిర్దేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిధుల గురించి ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో సీఆర్డీఏ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన రాజధాని నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అంతకుముందు,

వివరాలు 2లో..

## ఐపీఎస్ సంజయ్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ.. బెయిల్ పిటిషన్ కొట్టివేత

- నిధుల దుర్వినియోగం కేసులో జైల్లో ఉన్న సంజయ్
- బెయిల్ కోసం కోర్టులో పిటిషన్
- ఏసీబీ న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ కుమార్‌కు విజయవాడ ఏసీబీ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను

వివరాలు 2లో..

## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన సీఎం చంద్రబాబు

- విశాఖలో రూ. 86 వేల కోట్లకు పైగా పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- నేడు గూగుల్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం
- కర్నూలు, విశాఖ కార్యక్రమాలకు ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై వినతి
- రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు మద్దతు కోరిన సీఎం



వివరాలు 2లో..

## భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి మమతా బెనర్జీ డిమాండ్

- బెంగాల్ వరదలకు భూటాన్ నుంచి వచ్చిన నీరే కారణమన్న మమత
- కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదని ఆరోపణ
- వరదల కారణంగా ఇప్పటివరకు 32 మంది మృతి

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్‌ను అతలాకుతలం చేసిన వరదల విషయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పొరుగు దేశమైన భూటాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. భూటాన్ నుంచి ఆకస్మికంగా వెల్లువెత్తిన నీటి ప్రవాహం వల్లే తమ రాష్ట్రంలో తీవ్ర నష్టం వాటిల్లిందని, దీనికి

వివరాలు 2లో..



## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

- కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారన్న ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ చట్టసభ కనెసెట్ స్టాండింగ్ ఒవేషన్
- వచ్చే సంవత్సర నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదిస్తామన్న ఇజ్రాయెల్



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. ట్రంప్ వంటి వ్యక్తులు ప్రపంచానికి మరింత మంది అవసరమని ఆకాంక్షించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు బెంజమిన్ నేతన్యాహు ప్రభుత్వం ట్రంప్‌కు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చింది.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' వ్యాఖ్యలు... సిట్ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

- రాహుల్ 'ఓటు చోరీ' ఆరోపణలపై సిట్ విచారణకు నో
- సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- రాజకీయ వివాదాలకు కోర్టులు వేదిక కాదని స్పష్టీకరణ
- ప్రత్యామ్నాయ వేదికలను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన
- 'ఓటు చోర్ - గద్దీ ఛోడ్' అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యల దుమారం




పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోరీ' ఆరోపణ లపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చి ంది. ఇది రాజకీయ స్వభావం ఉన్న అంశమని, దీని కోసం న్యాయ స్థానాలను వేదిక చేసుకోరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## పోలీస్ శాఖను మూసేయడమే మేలు.. ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు



- తిరుమల పరకామణి కేసులో పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
- సీఐడీలో ఐజీ పోస్టు లేదన్న వాదనపై తీవ్ర అసహనం
- ఆధారాలు తారుమారు చేయడానికే జాప్యమని అనుమానం
- రికార్డులు వెంటనే సీజ్ చేయాలని హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ ఈ నెల 17కు వాయిదా

వివరాలు 2లో..

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్... నేడు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

- విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు రంగం సిద్ధం
- సుమారు రూ.87,250 కోట్లతో భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- ఢిల్లీలో నేడు ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య అవగాహన ఒప్పందం
- విశాఖను ఏఐ సిటీగా మార్చడమే ప్రధాన లక్ష్యం
- లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పన
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.87,250 కోట్లు) భారీ పెట్టుబడితో

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## వైసీపీ నేతల్లో అసంతృప్తులు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమివైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లోసరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను,కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేనఅధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలంసన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనేఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్టు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగిచేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి "ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి" అన్నట్లు మారింది. కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారుఅసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్దవాపోతున్నారని సమాచారం.ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

## పోలీస్ శాఖను మూసేయడమే మేలు.. ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

తిరుమల పరకామణి కేసు విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోలీసుల పనితీరుపై హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఏకంగా రాష్ట్ర పోలీస్ శాఖను మూసివేయడమే మేలని సంచలన వ్యాఖ్యలు చేసింది.పరకామణిలో జరిగిన అవకతవకలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సెప్టెంబర్ 19న ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇంతవరకు ఆ పని పూర్తి చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. దీనిపై సీఐడీ ఇచ్చిన వివరణపై మరింత అసహనం వ్యక్తం చేసింది. సీఐడీలో ఐజీ స్థాయి అధికారి పోస్టు ఖాళీగా ఉందని, అందుకే ఆదేశాలు అమలు చేయలేకపోయామని చెప్పడంపై తీవ్రంగా స్పందించింది."ఒక పోస్టు లేదనే కారణంతో కోర్టు ఉత్తర్వులను పక్కన పెడతారా? డీజీపీ, మొత్తం పోలీస్ శాఖ నిద్రపోతోందా? ఇదేనా మీరు పనిచేసే విధానం?" అని ఉన్నత న్యాయస్థానం పోలీసులను సూటిగా ప్రశ్నించింది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను తారుమారు చేసేందుకే ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేసింది.తక్షణమే ఐజీ స్థాయి అధికారిని నియమించి, తమ నిబద్ధతను చాటుకోవాలని పోలీస్ శాఖకు హైకోర్టు సూచించింది. పరకామణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేసి, తమ ముందు హాజరుపరచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

# సీఆర్డీఏ భవనం ప్రారంభం...

- మొదటి పేజి తరువాయి

సీఆర్డీఏ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి, ప్రతి అంతస్తునూ స్వయంగా పరిశీలించారు. ఏయే విభాగాలను ఎక్కడ ఏర్పాటు చేశారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో చర్చించారు. నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రస్తుతం వర్షాల వల్ల పనులకు కొంత ఆటంకం కలిగినా, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు పరుగులు పెట్టాలి. అవసరమైతే అదనపు వర్క్ ఫోర్స్, మిషనరీని రంగంలోకి దించండి. ఆర్థికపరమైన ఇబ్బందులు ఏవీ లేవు. ఈ విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇస్తాను" అని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్ తో పాటు పురపాలక శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్... నేడు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

'గూగుల్ ఏఐ హబ్' ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఒకటిగా నిలవబోతున్న ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరగనుంది. ఈ ఒప్పందంతో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (%ూ×%) నగరంగా రూపాంతరం చెందనుంది.ఢిల్లీలోని మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత ఆవిష్కరణలలో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.గత ఏడాది అక్టోబర్ 31న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలలో ఏపీలో ప్రపంచస్థాయి ఏఐ ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారు. ఆ తర్వాత పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫలించి, ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చింది. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌ను గూగుల్ నిర్మించనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట ఏర్పాటు చేసి విశాఖను దేశ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. 2028–2032 మధ్య కాలంలో ఏటా సగటున రూ.10,518 కోట్లను రాష్ట్ర జీఎస్‌డీపీకి చేర్చనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. అంతేకాకుండా, గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుంది. మొత్తం ఐదేళ్లలో దాదాపు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుందని

భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు సింగిల్ విండో క్లియరెన్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, ప్లగ్–అండ్–ప్లే సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ చారిత్రాత్మక పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు మార్గం సుగమం అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## జోగి రమేష్ చెప్తేనే చేశా.!

- మొదటి పేజి తరువాయి

జోగి రమేశ్ తనను మోసం చేశారని జనార్ధన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. "ఆఫ్రికా నుంచి రావొద్దని, బెయిల్ తానే ఇప్పిస్తానని నమ్మబలికారు. కానీ చివరకు హ్యాండ్ ఇచ్చి, ఈ కేసుతో ఏమాత్రం సంబంధం లేని నా సోదరుడిని కూడా ఇరికించారు. చిన్నప్పటి నుంచి పరిచయం ఉన్నప్పటికీ నన్ను మోసం చేయడంతోనే బయటకు వచ్చి నిజాలు చెబుతున్నాను" అని జనార్ధన్ రావు వీడియోలో పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. జనార్ధన్ రావు వెల్లడించిన వివరాలు ప్రస్తుతం ఏపీలో సంచలనంగా మారాయి. దీనిపై జోగి రమేశ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఐపీఎస్ సంజయ్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ.. బెయిల్ పిటిషన్ కొట్టివేత

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానం తోసిపుచ్చింది.అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీ), సీఐడీ అదనపు డీజీగా సంజయ్ కుమార్ పనిచేసిన కాలంలో సుమారు రూ.1.5 కోట్ల ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టినట్లు విజిలెన్స్ విభాగం తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగానే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి, గతంలో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో బెయిల్ కోసం ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే, ఏసీబీ తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు, బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. తాజాగా బెయిల్ పిటిషన్ కూడా తిరస్కరణకు గురికావడంతో, సంజయ్ కుమార్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది.

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

- మొదటి పేజి తరువాయి

వచ్చే సంవత్సరం నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును ప్రతిపాదిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రజాప్రతినిధులు ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గాను లేచి నిలబడి రెండున్నర నిమిషాల పాటు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ ఒహనా మాట్లాడుతూ, బందీల విడుదలకు ట్రంప్ కృషి చేశారని కొనియాడారు. యూదు ప్రజలు ఆయనను వేల సంవత్సరాలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ప్రపంచంలో శాంతిస్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ప్రపంచంలో ఎవరూ లేరని అన్నారు.ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసినందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్, నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగారు పావురాన్ని ట్రంప్‌కు కానుకగా ఇచ్చారు.

# భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి మమతా బెనర్జీ డిమాండ్

- మొదటి పేజి తరువాయి

ఆ దేశమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్‌పాయిగుడీ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, సహాయక చర్యలను సమీక్షించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

వరద బాధితులకు అవసరమైన అన్ని సహాయక, పునరావాస కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా చూసుకుంటోందని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని ఆమె ఆరోపించారు. భారత్, భూటాన్ మధ్య ఒక ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్‌ను కూడా భాగస్వామిని చేయాలని తాము చాలా కాలంగా కోరుతున్నామని గుర్తుచేశారు. తమ ఒత్తిడి ఫలితంగానే ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశానికి ఏర్పాట్లు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని తెలిపారు.

ఇటీవల డార్జిలింగ్, జల్‌పాయిగుడీ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు 32 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పొరుగున ఉన్న నేపాల్, భూటాన్‌లలోనూ భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

# నకిలీ మద్యం కేసులో కీలక మలుపు...

- మొదటి పేజి తరువాయి

దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నేడు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో వెలుగుచూసిన కల్తీ మద్యం ఘటనపై ఈ బృందం లోతుగా విచారణ చేపట్టనుంది.ఈ ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్‌ను చీఫ్‌గా నియమించారు. సిట్ సభ్యులుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, సీఐడీ ఎస్పీ కె. చక్రవర్తి, టెక్నికల్ సర్వీసెస్ ఎస్పీ మల్లికా గార్గ్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటికే ములకలచెరువు, భవానీపురం ఎక్సైజ్ పోలీసులు ఈ కేసుపై ప్రాథమిక దర్యాప్తు నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. తదుపరి విచారణను సిట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. నకిలీ మద్యం అక్రమ తయారీ, సరఫరా, పంపిణీ నెట్‌వర్క్‌పై సమగ్రంగా దర్యాప్తు చేసి మూలాలను వెలికితీయాలని స్పష్టం చేసింది. దర్యాప్తు పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది.

# రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' వ్యాఖ్యలు... సిట్ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) కొట్టివేసింది.ఇటీవల రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'లో మాట్లాడుతూ బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఓటు చోర్ – గద్దీ ఛోడ్' అనే నినాదంతో, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ, ఈసీ కలిసి ఓట్లు దొంగిలించాయని, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో కూడా ఇదే పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తారని అన్నారు. "కొందరు పారిశ్రామికవేత్తల కోసం ప్రజల ఓటు హక్కును దొంగిలించాలని చూస్తున్నారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా చోరీకి గురికాకుండా చూస్తాం" అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాహుల్ చేసిన ఈ ఆరోపణలపై సిట్ విచారణ జరపాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాను ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. "ఇలాంటి రాజకీయ అంశాల కోసం కోర్టులను వేదికగా

మార్చవద్దు. మీకు ఏవైనా అభ్యం తరాలు ఉంటే, ఎన్నికల సంఘం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించండి" అని పిటిషనర్‌కు స్పష్టంగా సూచించింది. కాగా, రాహుల్ చేసిన ఆరోపణలను బీజేపీ నేతలు, ఎన్నికల సంఘం అధికారులు అప్పుడే తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, టెక్ దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని, ఇందుకుగాను రూ. 86,000 కోట్లకు పైగా భారీ పెట్టుబడి పెట్టనుందని ప్రధానికి వివరించారు.

ఈ చారిత్రాత్మక పెట్టుబడికి సంబంధించి మంగళవారం ఢిల్లీలోనే గూగుల్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనుందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ప్రధానికి వివరించారు.

**అమరావతి, పోలవరంపై ప్రత్యేక దృష్టి**

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని, సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి సంస్థల నుంచి సుమారు రూ. 15–20 వేల కోట్ల నిధులు రానున్నాయని, దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, గత ఐదేళ్లలో జరిగిన జాప్యాన్ని అధిగమించేందుకు అనుసరిస్తున్న వ్యూహాలను ప్రధానికి సమగ్రంగా నివేదించారు.

**కీలక కార్యక్రమాలకు ప్రధానికి ఆహ్వానం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు ముఖ్యమైన కార్యక్రమాలకు ప్రధాని మోదీని ఆహ్వానించారు. అక్టోబర్ 16న కర్నూలులో జరగనున్న జీఎస్టీ 2.0 రోడ్‌షోకు, అలాగే నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సును ప్రారంభించేందుకు రావాలని కోరారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లకు హబ్‌గా మార్చి, దేశంలోనే నంబర్ వన్ జీడీపీ సాధించే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానితో భేటీ అనంతరం ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలతో కూడా చర్చలు జరిపే అవకాశం ఉంది.






# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


భక్తులకు ఆధ్యాత్మిక పరవశం – సింహరూపంలో దివ్య తేజస్సు ప్రసరించిన వెంకన్న

భక్తి తరంగాలతో కళకళలాడిన కోనసీమ తిరుమల



# అధ్యాత్మిక వైభవంగా సింహవాహన సేవ

## - భక్తులు తిలకించిన యోగా నరసింహుడి రూపం

**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 13:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి, భవానలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం నాలుగవ రోజు యోగ నరసింహ స్వామి అలంకరణలో స్వామివారు సింహవాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు.ఉత్సవాలలో భాగంగా ఉదయం ఆలయ సన్నిధిలో విష్ణు శక్తిని ప్రతిబింబించే పుణ్యాహవచనము, అష్టకళశారాధన, మహాస్నపనము, ప్రధాన హెూమములు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో యజ్ఞకార్యాలు వైభవంగా జరిగాయి.సింహ వాహన సేవలో యోగ నరసింహ స్వామి దర్శనం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీకగా, పరాక్రమం, ధైర్యం, తేజస్సుకు సూచకంగా భక్తుల మనసులను కదిలించింది. ఆలయమంతా పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి, భక్తుల కళ్లను చెదిరేలా శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఉత్సవంలో భాగంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు, ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు దంపతులు స్వామివారి కల్యాణమహెూత్సవానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీనివాస కళ్యాణం, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ భక్తులకు అందించారు.సాయంత్రం స్వామివారు యోగ నరసింహ అలంకరణలో సింహవాహనంపై వాడపల్లి మాడ వీధుల్లో విహరించి భక్తులకు ఆశీర్వచనమిచ్చారు. విద్యుద్దీపాలతో ప్రకాశించించిన వాడపల్లి దివ్య క్షేత్రం బ్రహ్మోత్సవంలో భాగంగా నాలుగవ రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వ్యాసధారణ భక్తులందరినీ ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, రాపాక శ్రీనివాస్ సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**భక్తి భావవ్యక్తీకరణ:**

సింహవాహనంపై దర్శనమిచ్చిన యోగ నరసింహ స్వామి భక్తులలో ధైర్యసిద్ధి, విజయస్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. పరమాత్మ పరాక్రమరూపంలో భక్తుల రక్షణార్థం అవతరించిన సింహరూప దర్శనం, వాడపల్లి క్షేత్ర భక్తుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయింది.









# నటరాజ పాద సేవలో...




- నాట్యమే ప్రాణంగా...
- తెలుగు బుక్ అవార్డు గ్రహీత
- నృత్యశ్రీ నాగిరెడ్డి దుర్గాప్రసాద్

**అంబాజీపేట, పెన్ పవర్,అక్టోబరు13:**గ్రామీణ ప్రాంతాలలో సాంస్కృతిక కళలను పెంపొందించేందుకు నేటి బాలికలు కు సాంప్రదాయ నృత్య కళలను అలవర్చాలనే సంకల్పంతో శ్రీరామాంజనేయ డాన్స్ అకాడమీ విద్యార్థులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం. పొందారని గురువు నృత్యశ్రీ నాగిరెడ్డి దుర్గాప్రసాద్ తెలిపారు.

ఈనెల 15న అంతర్జాతీయ కూచిపూడి నృత్య దినోత్సవాన్ని బాలికలచే ఘనంగా నిర్వహిస్తామన్నారు.

నృత్యకళా వికాసం విద్యా సమతౌల్యం నాటికంటే నేటికే గతం కంటే ప్రస్తుతకాలంలో ఈ కూచిపూడి నృత్యకల పట్ల అమెత-మైన ఆసక్తి కలిగి చిన్నారులందరు నాట్య మయూరిలుగా మార్పు చెందుతున్నారు. కూచిపూడి నృత్య కళకు పట్టం గడుతున్నారు. అలాగేవారి విద్యా వికాశం తో వెలుగుటకు, మనసిక ఉల్లాసాన్ని కల్గించుటన నృత్యం అమృతతుల్యం పురాణాలు ఇతిహాస గ్రంథాలు వివరించి, భోధించే కల్పవృక్షం కూచిపూడి నృత్యం, చదువు, కళ్ళతో సాధించే విజయం నవ సమాజ సింహాసనం పై అదిష్టించడంతో సమం.

. ప్రస్తుతం ఒక ప్రముఖ కళాశాలతో తెలుగు అధ్యాపకునిగా విధి నిర్వహణ చేస్తూ, తుదిశ్వాస వరకు నృత్యాన్ని వీడని వైనం నాది అని దుర్గాప్రసాద్ అన్నారు

ఇటీవల రాజమహేంద్రవరం కు చెందిన లాస్యప్రియ కూచిపూడి నృత్యనికేషన్ అధ్వర్వంలో నిర్వహించిన నేషనల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్టివల్ నందు ఈ అరుదైన అవకాశం లభించిందని, విద్యార్థులకు రికార్డులతో పాటు పిల్లలకి నాట్య బాల, నాట్య రాయంచ గురువు దుర్గాప్రసాద్ కు నాట్య కళా బ్రహ్మ పురస్కారాలును అందుకున్నామని తెలిపారు. గురువులు వీరికి నాటకం కూడా బ్రహ్మ పురస్కారాలను ప్రముఖులు, పూజ్యులైన పసుమర్తి శ్రీ నివాస శర్మ చేతులు మీదగా అందుకోవడం "ఆనందనీయం అని

తెల్పారు. ప్రదర్శనలే ప్రోత్సాహ సోపానాలు:- వీరు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రదర్శనలే చక్కని ప్రోత్సాహం అని ప్రముఖ క్షేత్రం అయిన అయినపల్లి, వాడపల్లి, అన్నవరం, అప్పనపల్లి, విజయవాడ వంటి దేవస్థానాల్లోను ప్రదర్శనలు ఇస్తూ ప్రశంసలు అందుకుంటున్నామని తెల్పారు. సుమారు 300 కు పైగా ప్రదర్శనలు చేసి ప్రశంసలు అందుకున్నారుని తెలిపారు.

లి పురస్కారాల పుష్పమాలికలు :-

వీరు చేస్తున్నటువంటి కూచిపూడి కళాకృషికి వివిధ సంస్థలు అందించిన పురస్కారాలు. 2018, హరిహర ఆర్ట్స్ అకాడమీ, కాకినాడ వారిచే "న్రత్యశ్రీ" 2025, శ్రవణమాస నృత్యాత్సవం, జ్యోతి నృత్య కళానికేతన్ కాకినాడు వారిచే నాట్యసారి, 2025, నేషనల్ డ్యాన్స్ కి మ్యూజిక్, ఫెస్టివల్, రాజమండ్రి. "నాట్య కళా బ్రహ్మ పురస్కారా లు అందుకున్నారు.



## హుక్కంపేట పంచాయతీ లోని కార్తికేయ నగర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- పట్టించుకోని పంచాయతీ అధికారులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13**: రూరల్ మండలం, హుక్కంపేట పంచాయతీ పరిధిలోని కార్తికేయ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామస్తులు గత రెండు నెలలుగా ఆపారిశుద్ధ్యం, మురుగు నీళ్ల మధ్య ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నెలకొన్న ఆద్వాన పరిస్థితులు, ముఖ్యంగా డ్రెయిన్ల లో నిలిచిపోయిన మురుగునీరు, దోమల స్వైర విహారం కారణంగా ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య వంటి భయంకర రోగాల బారిన పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ?గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడం తో రోడ్లపైకి, వీధుల్లోకి మురుగు నీరు పారుతోంది. కలుషితమైన నీరు వీధుల్లో నిలిచిపోవడంతో చుట్టూ దోమలు స్వైర విహారం తో కాలనీ వాదులు తీవ్రంగా బాధపడుతున్నారు. ఆ దారిలో వెళ్లాలంటే దుర్గంధాన్ని భరిస్తూన్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?ఈ మురుగు నీరు బయటకు పోయేందుకు ఔట్ లెట్ లేక చాలా రోజుల పాటువీధుల్లోనే నిల్వ ఉండి స్థానికులకు అనేక అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానిక మహిళలు వైద్యులు , ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి, సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్నప్పటికీ చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్టు గా పంచాయతీ అధికారులు, యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానిక మహిళలు, ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక కూటమి నాయకుల దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ ఆ నాయకులు కూడా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా సామాన్యుల రోడ్లు, వీధులు మురికి' కూపాలు గా మారగా, నాయకులు ,పెద్దలు నివసించే ప్రాంతాలు మాత్రం వీధులన్నీ పరిశుభ్రంగా ఉన్నాయని, తాము పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నామని తమ పట్ల తమ తమ ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ పంచాయతీ అధికారులలో మార్పు లేదని అసహనం వ్యక్తం చేశారు.?

?కార్తికేయ నగర్‌లో డ్రైనేజీ సమస్యకు కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, అవినీతి కూడా ఒక కారణం అని తెలుస్తోంది. గతంలో మేజర్ డ్రైనేజీ నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చినా, కేవలం మైనర్ డ్రైనేజీ మాత్రమే నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదేకాలనీ లో ఇటీవల కట్టిన కాలువ కూలిపోవడం నాసిరకం పనులకు నిదర్శనమని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

పరిస్థితిని చక్కదిద్దకుండా, ప్రజల కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికార యంత్రాంగం, నాయకులు తక్షణం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. వచ్చే వారం కల్లా మరమ్మత్తులు చేపట్టకపోతే ఉద్యమాన్ని ప్రారంభిస్తారని స్థానికులు మహిళలు హెచ్చరిస్తున్నారు.

## కల్తీ మద్యం స్కాం పై సిబిఐ విచారణ జరిపించాలి

- కల్తీ మద్యం అమ్మకాలు అరికట్టాలి
- ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు అమ్ముతున్న సిండికేట్లు
- మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో ఆందోళన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 13 :** రాష్ట్రంలో కుటీర పరిశ్రమగా సాగుతున్న కల్తీ మద్యం తయారీ, అమ్మకాలపై సీబీఐ తో విచారణ జరిపించాలని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కల్తీ మద్యం అరికట్టాలని కోరుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కటారి నగర్ రామాలయం సెంటర్ కు చేరుకుని పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించి,రాస్తారోకో చేశారు. నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు బలి మా కొద్దు బాబు మాకొద్దు, ఎన్ బ్రాండ్ మాకొద్దు బాబు, నాణ్యమైన మద్యం కాదు కాదు

నకిలీ మద్యం , కుటీర పరిశ్రమలు నకిలీ మద్యం తయారీ కేంద్రాలు అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పార్టీ మహిళా నాయకులు మద్యాభిషేకం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.

స్థానిక ప్రకాష్ నగర్ లో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ కు వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజల ప్రాణాలను తీస్తున్న కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని కోరారు. కల్తీ మద్యం కేసులో అరెస్టు అయిన వ్యక్తికి 2024 అసెంబ్లీ ఎన్నికలలో తంబాలపల్లి నియోజకవర్గం అభ్యర్థిగా టిడిపి టికెట్ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అతని గెలుపు కోసం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేశారని విమర్శించారు. ఇప్పుడు సిగ్గు లేకుండా వైసిపి పార్టీ కోవర్ట్ లని అంటారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారని, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేస్తున్నారని వారంతా వైసిపి కోర్టులా అని ప్రశ్నించారు. నకిలీ మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసిందని, వెనక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను నిగ్గు తేల్చాలని కోరారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో మద్యం సిండికేట్లు ఎమ్మార్పీ రేట్లు కంటే షాపులు నుంచే వసూళ్లు చేస్తు పేదల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. నకిలీ మద్యం తాగి మృతి చెందిన, అనారోగ్యం పాలైన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13**: రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఘనంగా జరిగాయి. నియోజవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై స్వయం సేవకులకు ఉత్సాహాన్ని నింపే దేశం కోసం ధర్మం కోసం ఆర్ఎస్ఎస్ అంటూ ఉత్తేజ భరిత మాటలతో ప్రసంగం చేశారు. రానున్న రోజుల్లో జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో స్వయం సేవకులను, కుల బేధం లేకుండా ఒకటే కులం హిందూ కులం అన్న భావంతో ప్రతి ఊరు నుంచి కూడా అధిక సంఖ్యలో దేశానికి ధర్మానికి సేవ చేసే వారిని తీసుకువచ్చి ఆర్ఎస్ఎస్ లో జాయిన్ చేస్తామని ఆర్ఎస్ఎస్ సేవలు ప్రతి పల్లెటూర్లు కూడా ఇంటింటికి ప్రచారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుబ్రహ్మణ్యం, కోరుమిల్లి నాగేశ్వరరావు, నాగం శ్రీనివాస్, వి.రాఘవరావు, బండారు అనిల్ కుమార్, గంగ శివ నారాయణ, ఆర్ఎస్ఎస్ సేవకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** జగ్గంపేట కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందిన సాయిరాం స్టిల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో

ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి రాధా, మారిశెట్టి గంగ, దేగల సత్తిబాబు, ఎండి కాజా, బద్ది సురేష్, దుర్గపు ప్రకాష్, బోండావీర సత్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై డి. రామ్ కూమార్



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు విక్రయిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో సీతానగరం మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇంటి వద్ద కానీ దుకాణ షాపుల్లో కానీ ఫైర్ క్రాకర్స్ నిల్వలుఉంచినా, లేదా విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనల విరుద్ధంగా ఎవరైనా దుకాణాలు ఏర్పాటు చేసి బాణసంచాలు విక్రయిస్తే అటువంటి వారి మీదచట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

## డీఎస్సీ ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరిక





**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 13:**మెగా డీఎస్సీ ఎగ్జామ్స్ 2025 ద్వారా ఉపాధ్యాయ అర్హత సాధించిన ఉద్యోగులు మండల స్థాయిలో 18 మంది ఉపాధ్యాయులు వారి వారికి కేటాయించిన పాఠశాలల్లో సోమవారం విధుల్లో చేరారు. అందులో భాగంగా కపిలేశ్వరపురం మండలం నారాయణ లంక స్కూలు కు 1 ,అద్దంకివారి లంక 1 కాలేరు 1, అంగర 5, టేకి 3 , మాచర 4 , వాకతిప్ప ఇద్దరు చొప్పున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విధుల్లో చేరారు. ఈ మేరకు నియామక పత్రాలను మండల విద్యా శాఖాధికారి కడలి తాతారావు అందజేశారు. నూతనం గా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో ఆయా గ్రామాల పెద్దలు, పాఠశాలల సిబ్బంది అభినందనలు
తెలుపగా విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.

## జీలుగుమిల్లి మండలంలో 144 సెక్షన్ అమలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, అక్టోబర్ 13:**జీలుగుమిల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా భద్రతా కారణాలతో 144 సెక్షన్ అమలులోకి తీసుకువచ్చినట్టు సోమవారం ఒక ప్రకటనలో ఎస్ఐ వి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ ఆదేశాలు ఈ నెల 30వ తేదీ వరకు అమలులో ఉండనున్నట్లు స్పష్టం చేశారు.
సెక్షన్ 144 ప్రకారం, ప్రజలు మూకుమ్మడి సభలు, బహిరంగ ర్యాలీలు, వ్యక్తిగత ఘర్షణలకు దారితీసే ఏవైనా సమావేశాలు నిర్వహించరాదు. ఐదు మందికి మించి గుంపులు కూడడం, బహిరంగంగా నిరసనలు చేపట్టడం, లేక ప్రజలలో కలహం రేకెత్తించే చర్యలు చేపట్టడం పూర్తిగా నిషేధించబడింది.
ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా చూడటానికి ఈ చర్యలు తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
అందరూ అర్థం చేసుకుని పోలీసుల సూచనలను గౌరవించాలని, ఎలాంటి అసౌకర్యం జరిగినా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 13:** పేద, మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా ఉంటుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి లబ్ధిదారులకు 16 లక్షల పదివేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదని సంకల్పంతో ఈ పథకం అమలు అవుతుంది అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. పోలవరం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పోలవరం, బుట్టాయిగూడెం జనసేన మండల అధ్యక్షులు గనపర్తి చిన్న, మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డి.బి.వి రాజు అపార్ట్మెంట్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు






- సెల్లార్ లోను, అక్రమ నిర్మాణాలు, వ్యాపారాలు
- చోద్యం చూస్తున్న మామూలు మత్తులో సిటీ ప్లానింగ్ అధికారులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 13 :**నగరం నడి బొడ్డన ,గోదావరి పుష్కర ఘాట్ ఎదురుగా ఉన్న డిబివి రాజు అపార్ట్మెంట్ లో కార్పొరేషన్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరిగినట్లు అపార్ట్మెంట్లో నివసిస్తున్న నివాసుతులు ఆరోపించారు. డి బి వి రాజు అపార్ట్మెంట్లో నివాసులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బంటుపల్లి గణేష్ విలేకరులతో మాట్లాడుతూ పుష్కర్ ఘాట్లో నిర్మించిన డిబివి రాజు అపార్ట్మెంట్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.
అపార్ట్మెంట్ నిర్మాణం కు కార్పొరేషన్ అధికారులు జి ప్లస్ 4 కు అనుమతులు ఇచ్చారని, అయితే అపార్ట్మెంట్ యజమాని మున్సిపల్ శాఖ నుంచి ఏ విధమైన అనుమతులు లేకుండా 5, 6 ఫ్లోర్లు నిర్మాణం చేసి వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నారని వివరించారు. 6 ఫ్లోర్లు అపార్ట్మెంట్ నిర్మాణం జరిగినప్పటికీ ఏ విధమైన పార్కింగ్ స్థలం లేదని తెలిపారు. అపార్ట్మెంట్ వాసులు సొంత నిధులతో కొనుక్కున్న కారిడార్ కూడా ఆక్రమణ చేశారని ఆరోపించారు. అపార్ట్మెంట్ లోపలికి వచ్చేందుకు భద్రత లేకుండా ఆరు మార్గాలు ఉన్నాయని తెలిపారు. ఆ మార్గాల నుంచి రాత్రి సమయల్లో అపరిచిత వ్యక్తులు కూడా అపార్ట్మెంట్లోకి ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అపార్ట్మెంట్ వాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లోకి ప్రవేశించకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరుతున్నప్పటికీ అపార్ట్మెంట్ నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. డి బివి రాజు అపార్ట్మెంట్ వెనుక వైపు ఉన్న భవనానికి దారి లేదని, ముందున్న భవనం స్థలం నుండి వెనక ఆపార్ట్మెంట్ లోకి వెళ్ళేందుకు ఉపయోగిస్తున్నారని అన్నారు. కారిడార్ కామన్ స్థలాన్ని కూడా ఆక్రమించి అపార్ట్మెంట్లో నివాసితులకు ఇబ్బందులు సృష్టిస్తున్నారని తెలిపారు. అపార్ట్మెంట్లో అగ్ని ప్రమాదం జరిగితే నివాసతులు, పిల్లలు, మహిళలతో, వృద్ధులు తప్పించుకునే మార్గం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అపార్ట్మెంట్ ను మున్సిపల్ కార్పొరేషన్, ఫైర్ సేఫ్టీ అధికారులు పరిశీలించి అపార్ట్మెంట్ నివాసితులకు రక్షణ కల్పించి తగిన సౌకర్యాలు కల్పించాలని నివాసతులు డిమాండ్ చేశారు.







# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

### లొల్ల పంచాయితీ సిబ్బందికి ఘన సన్మానం






**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 13**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు హాజరయ్యారు.
సమావేశ ప్రారంభంలో ఎంపీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ ం
మండల అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అమలు కావాలి. ప్రతి శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలి" అని సూచించారు.ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రివర్యుల చేత స్వచ్ఛత అవార్డు అందుకొని మండలానికి గౌరవం తెచ్చిన లొల్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ కాయల జగన్నాథం, పంచాయితీ కార్యదర్శి కె.ఎస్.ఆర్. కృష్ణమాచార్యులు, పారిశుద్ధ్య సిబ్బందిని ఎంపీపీ అన్నపూర్ణ ప్రత్యేకంగా సన్మానించి ప్రశంసించారు. వారి కృషి పట్ల సభలో అధికారులు, సభ్యులు ప్రశంసలతో మురిసిపోయారు.
తదుపరి మండల విద్యాశాఖ అధికారి పి.వి. ప్రసాదరావు మాట్లాడుతూ ం
విద్యాశాఖలో కొత్త మార్పులు చోటు చేసుకున్నాయి. రెండవ మండల విద్యాశాఖాధికారిగా ఎ. సత్యనారాయణ (ఎఫ్ ఎ సి ) బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎఫ్ ఏ -3 పరీక్షలు కొనసాగుతున్నాయి. ఎస్ ఇ ఎం -2 పుస్తకాలు మొత్తం 9,000 కాపీలు అందరికీ పంపిణీ చేశాం" అని తెలిపారు.వ్యవసాయ అధికారి జె. భార్గవ మహేష్ మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయకట్టుకు నీటి సరఫరా జరుగుతోంది. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని వివరించారు.ఈ సందర్భంగా వెలిచేరు ఎంపీటీసీ సభ్యులు తమ గ్రామంలో విద్యుత్ పోల్స్ అడ్డంగా ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించగా,
ఎలక్ట్రికల్ విభాగం ఎ.ఇ. టి. అశోక్ కుమార్ స్పందిస్తూ ం
ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు.సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు. మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల పురోగతిని వివరించారు.

## చెకుముకి సైన్స్ సంబరాల బ్రోచర్ విడుదల



**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 13**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల బ్రోచర్ విడుదల కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మండల విద్యాశాఖాధికారులు పి.వి. వరప్రసాద్ రావు, ఎ. సత్యనారాయణ సంయుక్తంగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్యామ్ జాదుగర్ మాట్లాడుతూ %–
%చిన్నారుల్లో శాస్త్రీయ దృక్పథం, తార్కిక ఆలోచన పెంపొందించడమే చెకుముకి సైన్స్ సంబరాల ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం ఈ సైన్స్ సంబరాలకు ప్రత్యేక అనుమతి ఇవ్వడం గర్వకారణం. ప్రతి పాఠశాలలో ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించి విద్యార్థుల్లో పోటీ తత్వం, విజ్ఞానాసక్తి పెంచాలి" అని అన్నారు.
ఆయన వివరించిన ప్రకారం, పాఠశాల స్థాయి పోటీలు అక్టోబర్ 18, మండల స్థాయి నవంబర్ 1, జిల్లా స్థాయి నవంబర్ 23, రాష్ట్రస్థాయి డిసెంబర్ 12, 13, 14 తేదీలలో జరుగనున్నాయి.
డాక్టర్ శ్యామ్ జాదుగర్ మాట్లాడుతూ,
ఈ సంబరాలు విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణల పట్ల ఆసక్తిని రగిలిస్తాయి. శాస్త్రం పట్ల ప్రేమ, తార్కిక ఆలోచన సమాజ అభివృద్ధికి పునాది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడు ప్రసాద్, ఎం. రవి, యుటిఎఫ్ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, వాసుకి, గోవిందు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం సహయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టీడిపి రాజానగరం నియెజకవర్గ ఇంచార్జి, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి సోమవారం అందచేశారు. సింగవరం గ్రామానికి చెందిన నాగోతు కృష్ణ మూర్తి 82,950 సంగన వెంకటేశ్వర్లు 56,910 సీతానగరం గ్రామానికి చెందిన పోలి పూర్తి బంగారమ్మ 43,823 మిర్తిపాడు గ్రామానికి చెందిన వాకలపూడి హనుమంతురావు 1,13,193 మునికూడలి గ్రామానికి చెందిన ముసలపల్లి మహాలక్ష్మి 30,000 చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూవైద్య ఖర్చుల ద్వారా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఒకపక్క అనారోగ్యంతో, ఇంకోపక్క ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం కొండంత ధైర్యాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, మండల టిడిపి అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, వలవల రాజా, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్‌కు 353 అర్జీలు





◆ నిర్ణీత గడువులో పరిష్కరించాలి: కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 13:**జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులు ఆదేశించారు. సోమ వారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ. త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను, అర్జీలను స్వీకరించిన అధికారులు వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించి సమగ్ర విచారణ చేపట్టి తక్షణ పరిష్కారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించా ల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో బియ్యం కార్డుల మంజూరు, పేర్ల మార్పులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి రికార్డులు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, పారిశు ద్ధ్యం, డ్రైన్లు, కాలువల్లో పూడిక తొలగింపు, ఆటో డ్రైవర్ల సమస్యలు వంటి అంశాలకు సంబంధించిన మొత్తం 353 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అలాగే కార్యక్రమానికి హాజరు కాలేని వారు తమ అర్జీలను %ఎవవనేశీ ఖు.ఎ.ఖుజూ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని దరఖాస్తు స్థితి తెలుసుకోవాలంటే 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుంది-ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని, ప్రజలు ఉపయోగించుకోవాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పీజీఆర్ఎస్ - మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ "పీజీఆర్ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 9 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్నీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారునికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100" మీ–కోసం కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు, నమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితి తెలుసుకోవచ్చునని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ బోర్డులో పేర్లు మార్చిన రెవెన్యూ సిబ్బంది




**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 13 :** మండల తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులో పేర్లు మార్పు చేసినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

సమాచార హక్కు చట్టానికి 20 సంవత్సరాలు అనే శీర్షిక న పెన్ పవర్ దినపత్రికలో సోమవారం వెలువడిన కథనంపై రెవెన్యూ సిబ్బంది స్పందించి బోర్డులో గతంలో ఉన్న పేర్లు మార్పు చేసి ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన మండల స్థాయి అధికారుల కార్యాలయాలలో ఆర్టిఐ బోర్డులో ఉన్న సమాచారాన్ని కచ్చితంగా అమలు చేయాలని పలువురు కోరుచున్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలి, నిర్వహించాలి

- 4 .70 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వ శ్వేత పత్రం విడుదల చేయాలి
- పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్వం ఇళ్ల కాలనీ లే కేటాయించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాసరావు డిమాండ్




**రాజమహేంద్రవరం , పెన్ పవర్, అక్టోబర్ 13** పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు వైద్య సీట్లు అందుబాటులోకి వచ్చే విధంగా, సమ సమాజ నిర్మాణంలో పేద వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలని, నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లోఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వేల ,లక్షల కోట్ల రూపాయల విలువ చేసే భూములను, ఆస్తులను, నిధులను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తున్న. కుటమి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం మెడికల్ కళాశాలలను ఎందుకు నిర్మించలేకపోతుందన్నారు. ప్రైవేట్ రంగం కన్నా ప్రమాదకరమైంది పీ పిపీ విధానమని, ఈ విధానంలో పెట్టుబడులు ప్రభుత్వానివి పెత్తనం ప్రైవేటు వారిదని దేశంలో ,రాష్ట్రంలో ఎన్నో పూర్వ ప్రాజెక్టులు నిరూపించా యన్నారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలో మాల్ ప్రాక్టీస్యాస్ జరిగాయన్న దానిపై ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీ, సిబిఐ విచారణ జరిగిందని ఆ నివేదిక ను ప్రభుత్వం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఆరు మెడికల్ కళాశాలలు నిర్మించారని ఆ పార్టీ చెప్తుండగా, కూటమి ప్రభుత్వంలో మిగిలిన 12 కాలేజీలను కట్టి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు . ప్రభుత్వ రంగంలో 15,000 ఉండే సీటు, పి పిపీ విధానంలో పది లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తారని అయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగంలో మెడికల్ కళాశాలలను నిర్మిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలను అనుసంధానం చేయడం వల్ల సామాన్య ప్రజలకు వైద్యం అందదన్నారు రాష్ట్రంలో ప్రైవేట్ రంగాల్లో మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు మెడికల్ కళాశాల మెడిక వ్యతిరేకిస్తున్నాయని, ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని , ప్రభుత్వమే నిర్మించాలని లేదంటే అఖిలపక్షాలతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం 4.70 చలో లక్షల ఉద్యోగాలు కల్పించామని ప్రకటనలు చేయడాన్నీ ఖండించారు. ఇచ్చిన ఉద్యోగాల కల్పన పై శ్వేత పత్రం ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 15,500 డీఎస్సీ ఉపాధ్యాయులు తప్ప ఉద్యోగాలను కల్పించలేదని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో 5000 మంది, టీసీఎస్ సంస్థలో 20 వేల మందిని ఉద్యోగాలను తీసేస్తే ,విశాఖలో ఐటీ సంస్థలకు భూములు దారా దత్తం చేస్తూ వేల ఉద్యోగాలు కల్పిస్తామనడం ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలని విమర్శించారు. గ్రామీణ ఉపాధి పథకంలో రాష్ట్రంలో 12 శాతం పని దినాలను పేదలు కోల్పోయిన ప్రభుత్వం మాట్లాడలేకపోతుందన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు గతంలో ఇచ్చిన పునరావస ఇళ్ల కాలనీలను ఇవ్వాలని, నిధులు కేటాయించి రోడ్లు, మంచినీరు కల్పించాలన్నారు. పాత పునరావాస ప్రాజెక్టులను పక్కనపెట్టి మళ్లీ కొత్తగా పునరావాసం కోసం గిరిజన భూములను లాక్కునే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందన్నారు. పాత పునరావాస భూములను, కాలనీలను, ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. గిరిజనుల తరఫున ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పోలవరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నట్లు అని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు టి .అరుణ్, పూర్ణిమ రాజు, పవన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## ర్యాలి గ్రామంలో శ్రీ సత్యదేవుని రథయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా

◆ అన్నపూర్ణాదేవి ఆలయం నుండి రథయాత్ర ప్రారంభం - భక్తుల సందడి





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 13:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సత్యదేవుని రథయాత్ర సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం నుండి రథయాత్ర ప్రారంభమై, గ్రామ వీధుల గుండా సాగింది. సత్యదేవుని దీక్ష ప్రచారంలో భాగంగా ఈ రథయాత్ర వివిధ గ్రామాలను సందర్శిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సందర్భంగా భక్తులు "జై సత్యదేవా" నినాదాలతో గగనతలం మార్మోగించారు. రథం పైన సత్యదేవుని విగ్రహాన్ని పూలతో, విద్యుద్దీపాలతో అలంకరించగా, గ్రామం అంతా ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో శివాలయం మాజీ చైర్మన్ గోగుల నాగేశ్వరరావు, సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు, సీనియర్ అసిస్టెంట్ రాంజీ, దాసర నరసింహమూర్తి, ప్రధాన అర్చకులు నరసింహమూర్తి, రథసారథి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి రథయాత్రలో పాల్గొని దివ్య దర్శనం పొందారు. గ్రామ వీధులలో ప్రతిధ్వనించిన మంగళ వాయిద్యాలు, పూల వర్షం, నాదస్వర ధ్వనులతో వాతావరణం భక్తి మయమైంది.

సత్యదేవుని రథయాత్ర భక్తులలో సత్సంకల్పం, ఆధ్యాత్మిక చైతన్యం, విశ్వాస బలం పెంపొందించిందని పాల్గొన్న భక్తులు తెలిపారు. ర్యాలి గ్రామం అంతా సత్యదేవుని జయజయధ్వనులతో భక్తి పరవశంతో కళకళలాడింది.

## అర్జీల పరిష్కారం లో అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలి

- కలెక్టరేట్ లో 137 అర్జీలు స్వీకరణ
- కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**ప్రజలకు తమ సమస్యలను సులభంగా, సమయం వృధా కాకుండా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్న సంబంధిత అధికారుల వద్ద పరిష్కారం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రతి అర్జీ సంబంధిత శాఖాధికారుల సమగ్ర పరిశీలన చేసి వేగవంతంగా పరిష్కారం చూపించాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రతి అధికారి వ్యక్తిగత బాధ్యత (జవాబుదారీతనం) కలిగి ఉండడంముఖ్యం అన్నారు. పౌరులు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఏ సమయంలోనైనా తమ సమస్యలను తెలియచేయవచ్చునని తెలియ చేశారు. తూర్పుగోదావరి కలెక్టరేట్ లో సోమవారం ప్రజా గ్రీవెన్స్ రీడ్రెస్ సిస్టమ్ లో మొత్తం 137 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో రెవెన్యూ 48, పంచాయత్ రాజ్ , గ్రామీణాభివృద్ధి 34, హోమ్ 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 8, శక్తి 5, మానవ వనరులు (పాఠశాల విద్య) 3, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం , పౌర సరఫరాలు 2, ఆరోగ్యం, వ్యవసాయం అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.

వేమగిరి కి చెందిన అయితిరెడ్డి శ్రీనివాస్ 2022 లో అనారోగ్యం కారణంగా తాత్కాలిక 50 శాతం సదరం స్థానంలో శాశ్వత సదరం సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు.

కడియం గ్రామానికి చెందిన ఒకే రేషన్ కార్డు ను విడివిడిగా రేషన్ కార్డు జారీ చేయాలని కోరారు. మర్కొండపాడు కి చెందిన తుట్టగుంట చిరంజీవి 28 సంవత్సరాలుగా సర్వే నంబర్ 88 (ఎ.0.50 సెంట్లు) భూమి సాగు చేస్తున్నారని, భూమికి పట్టా జారీ చేయాలని, రీ–సర్వే నిర్వహించాలని అభ్యర్థించారు. రాజమహేంద్రవరం నేషనల్ హైవే రోడ్ పక్క శ్రీనివాస వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్, స్కాచ్ బ్యారెల్ షాపులు 500 మీటర్ల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు, అధిక ధరల మద్యం విక్రయిస్తూ పేదలకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని బి.సి. సంఘ నాయకులు కోరారు. ఈ పీజీఆర్ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కే. భాస్కర్ రెడ్డి, ఎమ్. ఆర్. ఆర్. ప్రేమ్ కుమార్, పి. భాగ్యవతి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎల్. అప్పలకొండ, నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరామర్శ

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు తండ్రి రామవరం గ్రామ సీనియర్ టిడిపి నాయకులు అడబాల ముసలయ్య (చంటి) అనారోగ్యంతో కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అక్టోబర్ 7వ తేదీ మృతి చెందారు. అడబాల వెంకటేశ్వరరావును పరామర్శించేందుకు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని ఆయన స్వగృహానికి వస్తున్నారు. సోమవారం జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, ముసిరెడ్డి నాగేశ్వరరావు, గండేపల్లి ఎంపీపీ చల గళ్ళ దొరబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, పాఠంశెట్టి మురళీకృష్ణ, మంచికంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, కొప్పుల వీర్రాజు, డాక్టర్ ప్రసాద్, మీసాల చినబాబు, తాళ్లూరు మాజీ సర్పంచ్ ఒబ్బిణ్ణి వీరబాబు, శుద్ధ ఫ్యాక్టరీ సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి వీరంరెడ్డి కాశిబాబు, తూము కుమార్, తామరాడ మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్, గోనేడ సర్పంచ్ నీలం శ్రీనివాస్, రామవరం పంచాయతీ సెక్రటరీ పాల్, సచివాలయం సిబ్బంది, రావుల రాజా, గుర్రం మహాలక్ష్మి, అబ్బు, మరియు రామవరం గ్రామ ప్రజలు అడబాల చంటి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి వెంకటేశ్వరరావు, వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎండు తెగుళ్ల నివారణ పై రైతులకు అవగాహన

* వ్యవసాయ శాఖ అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్13:**సీతానగరం మండలంలోని చిన కోండేపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద ప్రస్తుతం వరి పంటలోఎండు తెగుళ్లపై నివారణపై వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ అధిక నత్రజని వాడకం వలన ఎండు తెగులు త్వరగా వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు. తెగులు సోకిన మడిలోని నీరుని తెగులు సోకని మడిలోకి వెళ్లడం ద్వారా కూడ తెగులు వ్యాపిస్తుందని ఈ తెగులు నివారించడానికి ఎటువంటి రసాయన మందులు లేవు అని తెలిపారు. తెగులను నివారించడానికి తగినంత వరకు నత్రజని ఎరువులు వాడాలని అలాగే పోటాష్ ఎరువులను ఎకరాకి 40 కేజీలు చప్పున రెండు దషాలుగా చివరి దమ్ములో 20 కేజీలు చిరు పొట్ట దశలో 20 కేజీలు వాడాలని అన్నారు. ప్రతీ సంవత్సరం పంట భూముల్లో రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించినట్లయితే తెగుళ్ల నివారణ తగ్గి అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. బ్యాక్టీరియా ఎన్ని తెగులను తట్టుకునే రకాలను సాగు చేయాలని తెలియజేశారు. అనంతరం పంట పొలాలను పరిశీలించారు. రైతులకు తగిన సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త అయిన మానూకొండ శ్రీనివాస రావు, డిఆర్సి ఏడిఏ జయ రామలక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి గౌరీ దేవి, అగ్రికల్చర్ విఏఏ, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## జీవన ఎరువులు వాడకంపై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో సోమవారం జీవన ఎరువుల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం సమన్వయకర్త డాక్టర్ ఎ.సీతా రామ శర్మ జీవన ఎరువులు వాడే విధానం, వాటి వాడకం వల్ల లాభాలు వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులను వాడుకోవాలని సూచించారు. జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ రసాయన ఎరువులకు బదులుగా నానో యూరియా, అలాగే సేంద్రీయ ఎరువుల వాడుకోవాలని పేర్కొన్నారు. పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ప్రభుత్వ పథకాలకు అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో, గ్రామ వ్యవసాయ సహాయకుడు, రైతులు పాల్గొన్నారు.

## జగపతినగరం శ్రావణి దుర్గ ఆలయం వద్ద భారీ అన్నదానం.





**కిర్లంపూడి, పెన్ పవర్,అక్టోబర్ 13:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామ శివారున ప్రత్తిపాడు వెళ్ళే దారిలో వేంచేసియున్న శ్రావణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవినవరాత్రుల ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ నిర్మాణ కర్తలు జగపతినగరం గ్రామానికి చెందిన చిట్టిబోయిన సూర్యనారాయణ, తలుపులమ్మ దంపతులు, తోపాటు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్తలు చిట్టిబోయిన సూర్యనారాయణ, తలుపులమ్మ దంపతులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన శ్రావణిదుర్గ అమ్మవారి ఆలయం వద్ద ప్రతి సంవత్సరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అన్న దాన కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించిన ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ అన్నదానం కార్యక్రమానికి జగపతినగరం,కిర్లంపూడి, చిల్లంగి, వేలంక, సింహాద్రిపురం, ప్రత్తిపాడు, చుట్టు ప్రక్కల గ్రామాలకు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు తరలివచ్చి అన్నప్రసాదములు స్వీకరించారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్





**జీఎస్టీ తగ్గింపుపై రామచంద్రపురంలో విస్తృత ప్రచారం**

**రామచంద్రపురం, పెన్ పవర్, అక్టోబర్ 13**:ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు, వ్యాపారులకు చేరువ చేయడానికి రామచంద్రపురంలో సోమవారం భారీ స్థాయిలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ అవగాహన బైక్ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమై రాజగోపాల్ సెంటర్ వరకు ఊరేగింది. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలపై మున్సిపల్ అధికారులు, జీఎస్టీ శాఖ అధికారులు ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్"పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు, వ్యాపారులకు నూతన జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను వివరించను న్నారు. జీఎస్టీ స్లాబుల తగ్గింపుతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సామాన్య ప్రజలకు ఉపశమనం లభించిందని తెలిపారుదేశ చరిత్రలో జీఎస్టీ సంస్కరణలు ఒక నూతన అధ్యాయం అని మంత్రి సుభాష్ అభివర్ణించారు. ఈ నెల 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కూటమి పార్టీ నాయకులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, స్టేట్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పి. సత్యనారాయణ, డీఈ శ్రీకాంత్, పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టైక్వాండో స్కూల్ గేమ్స్ కు ఎంపికైన అంబాజీపేట విద్యార్థులు ఎంపిక



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్13:** ఈనెల 10,11,12, వ తేదీన టైక్వాండో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాపట్ల జిల్లా పేటేరూ గ్రామం హై స్కూల్ లో జరిగిన పోటీలలొ అంబాజీపేట జడ్పీ హైస్కూల్ కు చెందిన. విద్యార్థులు ఎంపికయ్యారు. 20 కేజీల విభాగంలో కుడిపూడి కావ్య సుందరి హరిప్రియ లు ప్రథమ స్థానం లో నిలిచారు. 24 కేజీల విభాగంలో యెరుబండి ఇషా నాగ శ్రీనిజ రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. వీరు త్వరలో పంజాబ్ లో జరగబోవు జాతీయ స్థాయి టైక్వాండో స్కూల్ గేమ్స్ న కు ఎంపికయ్యారని సీనియర్ కోచ్ పి. త్రిమూర్తులు తెలిపారు.

ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ప్రజాప్రతినిధులు అభినందించారు. కోచ్ పి. భార్గవి శ్రీకళ. నారాయణ పాల్గొన్నారు.

## రైతులు రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకోవాలి



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్13:**రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకోవడం వల్ల భూసారాన్ని పెంపొందించుకోవచ్చని ఆచార్య ఎన్జరంగా వ్యవసాయ విద్యాలయ. జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం. నందకిషోర్ అన్నారు. జీవన ఎరువులు అవగాహన వారోత్సవాల్లో భాగంగా పుల్లేటికుర్రులో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన జీవన ఎరువులు వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులు, ఎన్ని రకాలు, వాటిని ఎలా వృద్ధి చేసుకోవాలి వీటిపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. జీవన ఎరువుల్లో ఆజ స్పైరిల్లమ్, అజటోబాక్టర్, అజోల్లా, సూడోమోనాస్, పాస్ఫేట్ సాల్ బూయలైజింగ్ బ్యాక్టీరియా, పోటాష్, పాల్ బ్యూలైజింగ్ బాక్టీరియా వాటిపై రైతులకు వివరించారు. ద్రవ రూప జీవన ఎరువులు వరి పంటల్లో ఎలా వినియోగించాలి. ఎంత మోతాదులో వాడాలి. ఎప్పుడు వాడాలి వంటి విషయాలను రైతులకు వివరించారు. రావేష్ విద్యార్థులు ఒక్కొక్క జీవన ఎరువుల పై రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను రక్షిద్దాం చదివిద్దాం



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సీతానగరం గ్రామంలో కస్తూర్బా గాంధీ జాతీయ స్మారక ట్రస్ట్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. శైలజ రాణి ఆధ్వర్యంలో ఆశ్రమ ప్రతినిధి జి. సుశీల అధ్యక్షతన సోమవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని ప్రోత్సహించుకుని ఆడపిల్లలను రక్షిద్దాం కార్యక్రమంపై తల్లితండ్రులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ కెశైలజ రాణి మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టిన దగ్గరనుంచి వివక్షత లేకుండా మగ పిల్లలతో సమానంగా జీవన అవకాశాలు విద్య అవకాశాలు కలిగించి వారిని అభివృద్ధి చెందేలా అన్ని రంగాల్లో భాగ్యస్వామ్ కల్పించాలని సమాజంలో అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎం సుధామాయి, ఎం పి హెచ్ ఓ వైయస్ రాయుడు, పిహెచ్ ఎన్ కె. ఆదిలక్ష్మి, సూపర్వైజర్ కే. సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ పి. నందీశ్వరరావు, ఏఎన్ఎం కే. శారద, ఆశా కార్యకర్తలు దేవి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలపై - కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**

భారీ ప్రమాదాలు నివారణ ఫ్యాక్టరీలు సంభావ్యత ,భద్రతా ప్రమాణాలపై తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పారిశ్రామిక భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించింది. సమావేశంలో భారీ ప్రమాదాలు నివారణ ఫ్యాక్టరీలు సంభావ్యత ఉన్న కర్మాగారాలు సమీక్ష లో పాల్గొన్నాయి జిల్లాలో మొత్తం 35 భారీ ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఇందులో ఎ-కేటగిరీ 9, బి 1-కేటగిరీ 13, బీ2-కేటగిరీ 13 ఉన్నాయి. గత సమావేశం తర్వాత తీసుకున్న భద్రతా చర్యలను సమీక్షించారు.

కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో ప్రతి ఫ్యాక్టరీ తప్పకుండా భద్రతా అధికారి నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేయాలని, రొటీన్ గా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చేయాలని, ప్రజలు కూడా ప్రమాదాలు పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండర్ విడుదల చేయడం, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్‌లెట్ తో కార్మికులకు అవగాహన కల్పించడం, భద్రతా నిర్వహణను కచ్చితంగా పాటించడం, ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ జిల్లా అధికారులను అప్రమత్తం తదితర అంశాలను అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు చేశారు.

భద్రతా చర్యల పై ప్రతీ ఫ్యాక్టరీ 45 రోజుల్లో పూర్తి రిపోర్ట్ సమర్పించాలనీ కలెక్టర్ తెలియ చేశారు. ,ఇందులో ఆన్-సైట్ , ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు.

ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం ఎస్ ఎమ్ ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హాజరు కాకపోవడంపై పునరావృతం కారాదన్నారు. ఈ సమావేశం ద్వారా జిల్లాలోని భారీ ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలను మరింత పెంపొందించి, అత్యవసర పరిస్థితులలో సమర్థవంతమైన సేవలు ప్రధాన లక్ష్యంగా పనితీరు ఉండాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె. కృష్ణ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డి ఐ సి జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా అగ్ని మాపక అధికారి ఎమ్. మార్టిన్ లూథరన్ కింగ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు, ఏపీ ఈ పి డి సి ఎల్ ఎస్ ఈ కె. తిలక్ కుమార్, సహాయ్ కార్మిక కమిషనర్ బి ఎస్ ఎమ్ వలీ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇతర శాఖల అధికారులు, వివిధ కంపెనీలకు చెందిన విజన్ డ్రగ్ ఎస్. అలీ, విశాఖ డెయిరీ %ఝ% . రవికుమార్, కెఎస్పి. హరీష్, శ్రావ్య షుగర్ యుకె. శ్రీ తేజ, గెయిల్ సీనియర్ అధికారి అభిషేక్ కుమార్, శుభోదయ కెమికల్స్ ఎ. భాను, టాగోర్ లేబొరేటరీస్ ఎస్. సుబ్బరాజు, ఐ ఓ సి కి చెందిన ఎమ్. భాస్కర్ రావు, ఆంధ్రా షుగర్ జి. రమేష్, ఆర్. నరేష్ రాజు, ఎస్ఎస్. సుబ్రహ్మణ్యం, ఎం. శ్రీనివాస్, ఆంధ్రా పేపర్ మిల్లు గోపినాధ్ దాస్, గ్రాసం పరిశ్రమలు విజయ్ కుమార్ రాజు, హెచ్‌పిసిఎల్ శివమ్ ఆనంద్, ఎపి ఐఐసి జూనియర్ మేనేజర్ వి. విజయ పాల్, సుభోదయ కెమికల్స్ కె. వెంకటబాబు సుమారు 60 కి పైగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బాలికల హక్కులపై అవగాహన






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బొమ్మూరులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యలయం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె వెంకటేశ్వరరావు ర్యాలీ నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాల ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కాలేజ్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, ఆడపిల్ల పుట్టుకకు సంబంధించిన సామాజిక దృక్పథం, టీనేజ్ ప్రెగ్నెన్సీ గర్భ విచ్ఛిత్తి చట్టం గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం వంటి ముఖ్య అంశాలపై విద్యార్థినులకు విపులంగా అవగాహన కల్పించారు. ఆడపిల్ల పుట్టుకను అడ్డుకోవడం చట్ట విరుద్ధమని స్పష్టంగా వివరించారు. ఈ చట్టం ప్రకారం గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరంగపరిగణించ బడతాయని వివరించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక ప్రభావాలు, బాలికల భవిష్యత్తుపై వాటి ప్రతికూల ఫలితాలను విద్యార్థినులకు తెలియజేశారు. బాలికల విద్య, భద్రత సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని హైలైట్ చేశారు. ప్రతి బాలికకు సమాన హక్కులు, సమాన అవకాశాలు ఇవ్వడం సమాజ బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అధికారులు బాలికలు ధైర్యంగా చదువుకోవడం, ఉన్నత లక్ష్యాలు సాధించడం ద్వారా సమాజంలో మార్పు తేవాలని పిలుపునిచ్చారు. "ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఒక కుటుంబం ఎదుగుతుంది" అనే సందేశాన్ని విద్యార్థినులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో డి ఐ ఓ. కోమల, డి పి ఎం ఓ డా.శ్రీవల్లి, డిప్యూటీ డెమో ఎన్.ఆర్.పి.ఎస్. సత్య కుమార్, హెల్త్ సూపర్వైజర్స్ శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు.

# దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి టీం మణికర్ణిక సాయం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న జగ్గంపేటకు చెందిన మణికర్ణిక టీం సభ్యులు ఒక నిరుపేద కుటుంబానికి సాయం అందించి మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మణికర్ణిక టీం సభ్యులంతా నెలకు వంద రూపాయలు చొప్పున వారి కష్టార్జితంలో డబ్బులను మణికర్ణిక సేవా నిధికి జమ చేసి ఇటువంటి కుటుంబాలకు సహాయాన్ని అందజేస్తూ యువతను సేవా మార్గం వైపు నడిపిస్తున్నారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కొత్తూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తలారి రాజు దీర్ఘకాలిక అనారోగ్యంతో మంచాన్ని పట్టి ఆ వ్యాధి తీవ్రతతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మణికర్ణిక టీం సోమవారం రెండు నెలలకు సరిపడా కిరాణా సరుకులు అందించారు. ఈ సందర్భంగా మణికర్ణిక వ్యవస్థాపక అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజా అనూష, వైస్ ప్రెసిడెంట్ మొగలంక శ్రీనివాస్, సభ్యులు చిక్కాల మణికంఠ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో మణికర్ణిక టీం ముందుంటుందన్నారు. ఈ సంస్థ ద్వారా అనాథ పిల్లల్ని చదివించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ జుత్తుక నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

# వర్షం నీటితో నిండిన రహదారులు





**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 13 :**వాతావరణంలో మార్పుల కారణంగా గత కొంతకాలంగా తరచూ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ ఏడాది అనూహ్యమైన రీతిలో వర్షాలు కురవడం విశేషం. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఓ మోస్తారు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దసరా పండుగ రోజుల్లో వాతావరణం పొడిగా ఉండి ఎండలు కాసాయి. అనంతరం రెండు మూడు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఏదో ఒక గ్రామంలో ఏదో ఒక సమయంలో వర్షం కురుస్తూనే ఉంది. శనివారం మధ్యాహ్నం దేవరపల్లి,నల్లజర్ల మండలాల్లో కురవగా గోపాలపురం మండలంలో మాత్రం అదే రోజు రాత్రి వర్షం పడింది. అలాగే సోమవారం ఉదయం సుమారు రెండు గంటల సేపు ఏకధారగా కురుస్తూనే ఉంది. ఈ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. రహదారుల వెంబడి నీరు ప్రవహిస్తూ ఉండడంతో చూపర్లకు పిల్ల కాలువల్లా దర్శనమిస్తున్నాయి. రోడ్లపై ఉన్న గోతులు వర్షం నీటితో నిండి చెరువుల మాదిరిగా కనిపిస్తున్నాయి. నీరే కదా అని ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని చూసి వర్జీనియ పొగాకు రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఆగస్టు నెల నుండి వర్జీనియ పొగాకు నారుమడులు కట్టడం మొదలు పెట్టారు. ప్రస్తుతం నారు పెరిగి పెద్దవ్వుతున్నది. పొగాకు నాట్లు ఇప్పటికే ప్రారంభం అవ్వాల్సి ఉంది. తరచూ కురుస్తున్న వర్షాల కారణంగా దుక్కులు అదును ఇచ్చే పరిస్థితి లేదని గగ్గోలు పెడుతున్నారు. వాతావరణం అనుకూలించి ఎండలు కాస్తే దుక్కులు దున్ని నాట్లు వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు.

# బోల్లంక భూములు దళితులకు అప్పగించాలి. అగ్ర వర్ణ దోపిడి అరికట్టాలంటూ ధర్నా..






**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 13**
స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వద్ద సోమవారం ఎ పి రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొండా దుర్గారావు మాట్లాడుతూ కపిలేశ్వరపురం రెవెన్యూ విలేజ్ బోళ్ళంక లో దళితులకు 1986లో సుమారుబీ 50 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని ,ఈ భూమిని అనేక కష్టాలు పడి దళితుల సాగులో తీసుకొచ్చిన తర్వాత అగ్రకులాలకు చెందినవారు దళితుల్ని భూముల నుంచి తరిమేశారని ఆరోపించారు.

అనేకసార్లు అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోకపోవడంతో ధైర్యం. చేసి భూముల్లోకి వెళ్లి మొక్కలు పెట్టి సాగు చేసుకునే ప్రయత్నం చేస్తే పోలీసులు అక్రమ కేసులు పెట్టి హింసించారని వాపోయారు. దళితులు అనేక దశాబ్దాలుగా చేసుకునే పని లేక తీవ్రమైన దారిద్ర్యం అనుభవిస్తున్నారని అన్నారు. తక్షణం రికార్డులు పరిశీలించి, ప్రభుత్వం కుదళితులకు కేటాయించిన భూములను సర్వే చేసి, ఆక్రమించుకున్న వారిని మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని, భూమిని దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పి ఫోర్ పథకంతో పేదరికం నిర్మూలిస్తాననడం పెద్ద దగా దుర్గారావు ఆరోపించారు. పేదలకు పని చూపకుండా, ఉపాధి హామీ పథకంలో సైతం పనులు లేకుండా, కాంట్రాక్టర్లు, కార్పొరేట్ యజమానుల దగ్గర పేదలని బిచ్చగాళ్ళుగా మార్చే ప్రయత్నం పి ఫోర్ పథకం అన్నారు. దేశమంతా ఈరోజు కాంట్రాక్టర్లు, కార్పొరేటు సంస్థల యజమానులు లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు, ప్రభుత్వానికి ఎగవేస్తున్నారని, విదేశాలకు పారిపోతున్నారని వారి మీద ఎలాంటి చర్యలు ఉండవన్నారు. టి సుబ్బరామిరెడ్డి అనే కాంట్రాక్టర్ కు కూడా 56 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను రద్దు చేయడం జరిగిందని, ప్రజల ధనాన్ని ఒకవైపు ధనవంతులకు కట్టబెడుతూ, తిరిగి అదే ధనవంతులు పేదలని ఆదుకోవాలని మాట్లాడడం చంద్రబాబు మోస పూరిత విధానం విమర్శించారు. అధికారులు తక్షణమే దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సాకా బాబురావు, పల్లేటి నానిబాబు, కొడమంచిలి జాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్పందనలో ఎంపీడీవో భానోజీ రావు కు తాహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో బో ల్లంక దళిత రైతులు, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంపై వైఎస్ఆర్సీపీ రణభేరి






**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 13 :** రాష్ట్రంలో నకిలీ మద్యం దందా జోరుగా సాగుతున్నా కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదని వైయస్సార్సీపీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు సోమవారం స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించి నకిలీ మద్యం, బెల్ట్ షాపులను అరికట్టాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నకిలీ మద్యం ఏరులై పారుతోందని, నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్ రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా కూడా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైన్ షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి అనర్హులను తొలగించాలని మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలన్నారు. పాఠశాలలు, దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కంటి సాయి ప్రసాద్, బొడ్డు తులసీ మంగతాయారు, రంగనాథం శ్రీనివాసరావు, ఏలేటి అనంతలక్ష్మి, నల్లల సూర్యకుమారి, నల్లల గోవిందు, పాగా సురేష్ కుమార్, కాపగంటి కామేశ్వరరావు, బండారు వీరబాబు, ఇనకొండ వీర విష్ణు చక్రం, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులు పూర్తి చేయాలి.




**2026-27 బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం.**

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయడంతో పాటు జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలని పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఏ రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని కోఆప్షన్ సభ్యుడు షేక్ షరీఫ్, అర్హులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పినపళ్ల సర్పంచ్ సంగిత సుభాష్, ఉచిత బస్సు పథకం అధ్వాన్నంగా తయారైందని మోదుకూరు ఎంపీటీసీ చంద్రు సునీత, మూతబడిన ఆర్వోప్లాంట్‌ను పునరుద్ధరించాలని సంధిపూడి సర్పంచ్ తోట భవానీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం 2026%-%27 బడ్జెట్ మిగులు బడ్జెట్ సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తహసీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు, ఏడీఏ సీహెచ్‌కెవి.చౌదరి, సీడీపీఓ అధికారి గజలక్ష్మి, ఏఓ బి.మీనా, గృహనిర్మాణశాఖ జేఈ దర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 13:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సర్వసభ్య సమావేశం అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఏ రాజు మాట్లాడుతూ జీఎస్టీ స్లాబుల తగ్గింపు వల్ల సన్న, చిన్న కారు రైతులకు వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గిందన్నారు. అలాగే గృహోపకరణాలు, తదితర వస్తువులపై జీఎస్టీ తగ్గడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వంటిపల్లి పాపారావు భారీ విరాళం



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు భారీ విరాళాన్ని అందజేశారు. కళాశాలలో నూతన ఆర్వో ప్లాంట్, జిరాక్స్ యంత్రంతో పాటు కళాశాల మైనర్ మరమ్మత్తుల కోసం మొత్తం రూ.2లక్షల విరాళాన్ని వంటిపల్లి పాపారావు సోమవారం కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో పినపళ్ళ సర్పంచ్ సంగీత సుభాష్, గుణ్ణం వీర్రాజు, గన్ని విష్ణు, గారపాటి త్రిమూర్తులు,కాలా సాయిబాబు, వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దాత వంటిపల్లి పాపారావును పలువురు అభినందించారు.

# స్వర్ణాంధ్ర సేవా సంస్థ నైపుణ్య శిక్షణ కేంద్రంలో మెటీరియల్ పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 13 :**స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్యూటిషన్ ,కుట్టు , మగ్గం వర్క్ లలో శిక్షణ పొందుతున్న 72 మంది విద్యార్థినులకు ఉచితంగా మెటీరియల్ బహుకరించారు. సోమవారం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో గల నైపుణ్య శిక్షణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 36 వేల రూపాయల విలువైన మెటీరియల్ను విద్యార్థినులకు రాంబాబు అందించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 80 వ బ్యాచ్ 45 రోజులు పాటు జరిగే శిక్షణలో బ్యూటిషన్ కోర్స్ తో పాటు కుట్టు మగ్గం వర్కులలో మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తామన్నారు.ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర ప్రాంగణానికి వచ్చి చేరవచ్చునన్నారు.శిక్షణా కాలంలో ఉచిత మెటీరియల్, మధ్యాహ్నం భోజనం శిక్షణానంతరం సర్టిఫికెట్ అందిస్తామన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు కోరారు.ఇంత వరకు తమ శిక్షణా కేంద్రం లో సుమారు 20వేల కు పైబడి మహిళలు ఉచితంగా శిక్షణ పొందారన్నారు. అనేకమంది ప్రభుత్వ పాఠశాలలలో కుట్టు టీచర్లుగాను , స్వయం ఉపాధి అవకాశాలను పొందరన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ దివ్య , సింధు, మీరాకుమారి స్వర్ణాంధ్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వితరణ



**రాజమహేంద్రవరం పెన్ పవర్, అక్టోబర్ 13**
స్థానిక రాజమహేంద్రి మహిళ కళాశాలలో చదువుతున్న 40వ డివిజన్కు చెందిన సున్నం భార్గవి రాష్ట్ర స్థాయి మహిళ క్రికెట్ పోటీలకు ఎంపికైంది. బౌలింగ్ ను అద్భుతంగా చేసే ఈ క్రీడాకారిణి ఆర్థికంగా ఇబ్బంది పడుతోందని డివిజన్కు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఒక జత షూ అందించడంతో పాటు ఆ క్రీడా కారిణికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులకు కావాల్సిన ఫీజులు చెల్లించడం, క్రీడా కారులను ప్రోత్సహించడం తమ ట్రస్టు ఆనవాయితీగా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, మొకమాటి సత్యనారాయణ, మదన్ సింగ్, సింహా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


# లింగ వివక్షను నిర్మూలిద్దాం..

- ఆడబిడ్డను రక్షిద్ధాం



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**నేటి సమాజంలో లింగ వివక్షను పూర్తిగా నిర్మూలించి ఆడబిడ్డను రక్షించుకోవడం ద్వారా సృష్టిని కాపాడదామని ఎంఈఓలు భమిడిపాటి అప్పాజీ, ఎన్.రాజు అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. లింగ వివక్షత నిర్మూలన వారోత్సవాలను పురస్కరించుకని వైద్య ఆరోగ్య సిబ్బంది కె.శ్వేత, కె.సుజాత, జి,లోవకుమారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు కె.ఉమాదేవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఈసదస్సును ఎంఈఓలు ప్రారంభించారు. అలాగే ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో లింగ వివక్ష వల్ల కలిగే అనర్థాలను, సృష్టిలో సంభవించే సమస్యలను విద్యార్థులకు వివరించారు. లింగ వివక్ష నిర్ధారణకు పాల్పడినా, ప్రోత్సహించినా ప్రభుత్వం తీవ్రమైన నేరంగా పరిణగించ బడుతుందన్నారు.ఈచట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే జైలు జరిమానా విధించవచ్చునని హెచ్చరించారు, సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, ఆర్,బాలమణి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో కొత్తగా 19 మంది ఉపాధ్యాయులు జాయినింగ్



**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 13:** మండలంలో సోమవారం 19 మంది ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారని మండల విద్యాశాఖ అధికారి కే తాతబ్బాయి దొర తెలిపారు. డి ఎస్ సి 2025 లో ఎంపిక అయిన ఉపాధ్యాయులు మండలంలో ఉన్న వివిధ పాఠశాలల్లో జాయిన్ అవ్వడం కోసం జాయినింగ్ రిపోర్టులు ఎంఈఓ ఆఫీసులో సబ్మిట్ చేశారని తెలిపారు. జాయిన్ అయినా 19 మందిలో 16 మంది ఎస్జీటీలని, ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు జాయిన్ అయ్యారని తెలిపారు.

# సంపద సృష్టిస్తామన్నారు.కల్తీ మద్యంతో కోట్లకు పడగలెత్తుతున్నారు.

- కల్తీ మద్యం ఏరులై పారుతుంది.
- వీధివీధిన బెల్టు షాపులు.సిబిఐ విచారణ చేపట్టాలి.కల్తీ కుంభకోణంలో ప్రభుత్వ పెద్దలు.
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆరోపణలు.



**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 13**
ఎన్నికల ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తాను ఎన్నికల్లో గెలిస్తే సంపద సృష్టిస్తానని చెప్పేవారని తీరా అధికారంలోకి వచ్చిన అనంతరం కల్తీ మద్యం వంటి కుంభకోణాలతో టిడిపి మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు కోట్లకు పడగలు ఎత్తేలా వారికి సంపద దోచి పెడుతున్నారని రాష్ట్ర సబ్ ఆర్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ, మండపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తోట త్రిమూర్తులు ఆరోపించారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కల్తీ మద్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కల్తీ మద్యం దొరికిన వెంటనే ప్రభుత్వం ఉలిక్కిపడి సర్దుబాటు చేసుకునేందుకు ఆలోచన చేస్తుందని విమర్శించారు. దీన్ని పెద్ద పరిశ్రమల చంద్రబాబు అభివృద్ధి చేశారని ఆరోపించారు. బెల్ట్ షాపులు ఏర్పాటు ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయ వనరులుగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో వార్డుల్లో వేలం వేసి మరి బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారంటే దీనిపైన వచ్చే ఆదాయం ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చని వివరించారు. టిడిపి కార్యకర్తలకు ఆయా గ్రామాల్లో కేటాయిస్తున్నారన్నారు. ఒకవేళ పోటీ ఉంటే వేలంపాటలు నిర్వహించి మరి షాపులు ఇవ్వడం దేనికి సాంకేతమని ప్రశ్నించారు. గత వైసిపి హయాంలో బెల్ట్ షాపులు అనేవి లేనే లేవని చెప్పారు. ప్రభుత్వమే బ్రాందీ షాపులను నిర్వహించేదన్నారు. పట్టణాలు గ్రామాలకు దూరంగా ఊరికి చివర మద్యం షాపులు నిర్వహించే వారిని పేర్కొన్నారు. ఇప్పుడు పట్టణంలో నడి బోడ్డు లో జనవాసాల మధ్య వీటిని ఏర్పాటు చేస్తూ ప్రజలను అవహేళన చేస్తున్నారని విమర్శించారు.నకలి మద్యం కేసుకు సంబంధించి నిందితులకు ప్రభుత్వ సహకారం లేకుండా ఇంత పెద్ద ఎత్తున నకిలీ ఎలా తయారవుతుందని ప్రశ్నించారు. విజయవాడ పక్క నియోజవర్గంలో పెద్ద ఎత్తున మద్యం గౌడన్ నడుపుతున్నారా అంటూ ప్రశ్నించారు. చిత్తూరు జిల్లా అమలాపురంలో పెద్ద ఎత్తున మద్యం ఇటీవల పట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వం తప్పిదాలు ఎత్తిచూపుతున్న చంద్రబాబు తన ప్రభుత్వంలో జరుగుతున్న కల్తిని ఎందుకు అరికట్ట లేకపోతున్నారని ప్రశ్నించారు. బెల్టు తాట తీస్తాం అనే చంద్రబాబు ఎక్కడ తీశారన్నారు. అధికారులు తీరు మార్చుకోవాలని పదేపదే చంద్రబాబు అంటున్నారని ముందు చంద్రబాబు తీరు మార్చుకోవాలని పేర్కొన్నారు. ఆఫ్రికా నుండి జనార్ధన్ ను మద్యం కేసులో తీసుకువచ్చారని ముంబై ఎయిర్పోర్టులో అతని సెల్ ఫోన్ మిస్ అయినట్లు చెబుతున్నారన్నారు. ఆ ఫోన్ దొరికితే అన్ని విషయాలు బయట పడతాయని తెలిపారు. ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే డేటా సేకరించాలని సవాల్ విసిరారు. సిట్ విచారణ వేస్తాం అంటున్నారని సిట్ అధికారులు చంద్రబాబుకు కనుసన్నల్లో ఉన్నవారే కదా అంటూ నిలదీశారు. జనార్దన్ వైసీపీ నాయకుడనీ తమ కోవర్టు అని ప్రస్తుతం చంద్రబాబు అంటున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఏమనుకుంటున్నారో అనే ధ్యాస లేదని విమర్శించారు. లేకుంటే పార్టీ నుంచి సస్పెండ్ చేశామని చెప్తున్నారన్నారు. టిడిపి పెద్దల భాగస్వామ్యం తోనే ఈ నకిలీ మద్యం రాకెట్ పనిచేస్తుందని ఆరోపించారు. సిఐడి ద్వారా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం లేఖ రాస్తే సీబీఐ విచారణ నిమిషాల్లో చేపడుతారని సలహా ఇచ్చారు. కల్తీ మద్యంతో చంద్రబాబు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ప్రజలు మోసపోయారన్నారు. సంపద పెరిగేది ప్రజలకు కాదని టిడిపి నాయకులు ఎమ్మెల్యేలకు సంపద వస్తుందని విమర్శించారు. మండపేట పట్టణంలో బ్రాందీ షాపు మున్సిపాలిటీకి అతి సమీపంలో ఏర్పాటు చేసి అక్కడి ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నారని విమర్శించారు. దీనిపై తాను ప్రశ్నిస్తే మరో షాపు తీసుకొచ్చి అదే చోటులో ఏర్పాటు చేశారని ఇది ఇక్కడి పరిస్థితి కి అద్దం పడుతుందని విమర్శించారు. కల్తీ మద్యం జరుగుతున్న కుట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. గతంలో బెండ తీస్తామన్న చంద్రబాబు ఇప్పుడు బెల్ట్ తీస్తానని అంటున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న బెల్టు షాపులు రద్దు చేస్తామని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాపారం చేస్తున్నదే చంద్రబాబుని దుయ్యబట్టారు.అందుకే దాని జోలికి పోరని పేర్కొన్నారు. వందల కోట్ల సంపాదించే ప్రణాళికతో పక్కాగా నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నట్లు విమర్శించారు. తూతూ మంత్రంగా సీట్ వేసాం అని చెబుతూ కేసు నీరు కార్చే కుట్ర జరుగుతుందన్నారు. అసలు ముద్దాయిలకు చంద్రబాబు ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. తక్షణమే నకిలీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై తమ పార్టీ దశల వారి ఉద్యమానికి శ్రీకారం చుట్టుతుందని హెచ్చరించారు. ఈ సమావేశం లో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, వైసిపి పట్టణ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, పిల్ల వీరబాబు, మందపల్లి రవికుమార్, జొన్నపల్లి సత్తిబాబు, తణుకు అశోక్, యరమాటి వెంకన్న బాబు, టి పుల్లేశ్వరరావు కుడిపూడి రాంబాబు, నాగులపల్లి రామకృష్ణ, చిన్ని గంగాధరం, టేకుమూడి శ్రీనివాస్, కొడమంచిలి భాస్కర్ రావు, ముమ్మిడివరపు బాపిరాజు తదితరులు ఉన్నారు.

# కల్తీ మద్యాన్ని నిషేధించాలి-మాజీ మంత్రి వనిత





**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 13 :**రాష్ట్రంలో కల్తీ మద్యం నిషేధించి తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ తానేటి వనిత అన్నారు.రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని నిషేధించాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.వనిత అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల మండలాలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.ముందుగా దేవరపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కల్తీ మద్యాన్ని తాగడం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ మద్యాన్ని నిషేధించాలన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం దేవరపల్లి ఎంపీపీలు ఉండవల్లి సత్యనారాయణ,కేవీకే దుర్గారావు,మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్ రావు,నరహరశెట్టి రాజేంద్రప్రసాద్,వెలగా శ్రీరామ్మూర్తి,కూసం రామ్మోహన్ రెడ్డి,వాదాలకుంట గ్రామ ఉపసర్పంచ్ వల్లభనేని సత్యనారాయణ,పోతిరెడ్డి నాగరాజు,సాలి వేణు.కాకులపాటి శ్రీను,సాధనాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ధరలు వినియోగదారులకు అందాలి

మండపేట సహాయ కార్మిక అధికారి నాగమల్లేశ్వరరావు.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**నూతనంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 లో 5శాతం,18శాతం స్లాబులు మాత్రమే ఉంటాయని మండపేట సహాయ కార్మిక అధికారి నాగమల్లేశ్వరరావు తెలిపారు. సోమవారం జీఎస్టీ అవగాహన వారోత్సవాలు లో భాగంగా ఆలమూరులో వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం అమల్లోకి వచ్చిన జీఎస్టీ లో భాగంగా రోజు వారీ వినియోగించే వస్తువులపై భారీగా పన్ను తగ్గింపు జరిగిందన్నారు. గ్రామంలో వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ నినాదంతో ర్యాలీ చేపట్టారు. జీఎస్టీ తగ్గింపు ధరలు వినియోగదారులకు అందేలా వ్యాపారులు చూడాలన్నారు. దానితో వినియోగదారులు లబ్ధి పొందడమే కాకుండా వ్యాపారులకు వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు.

# గౌతమి కోఆపరేటివ్ సూపర్ బజార్ ఆస్తుల రక్షణ చర్యల పై సెక్షన్ 52 తనిఖీ



**-కౌలు రైతులకు రుణాల మంజూరులో పారదర్శకత**
**- కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 13 :**జిల్లాలో కౌలు రైతులు కూడా భూమి యజమానులతో సమానంగా పంట రుణాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.
సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 7వ జిల్లా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతులకు రుణాల మంజూరులో ఎదురవుతున్న అడ్డంకులు, భూముల మార్టిగేజ్ ప్రక్రియ, కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలను సమీక్షించారు. కౌలు రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా సహకార సంస్థలు, బ్యాంకులు సమన్వయంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యజమాని రైతులు ఉన్న చోట కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడం తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రుణాల మంజూరులో పారదర్శకతతో పాటుఎన్ పి ఏ లేకుండా సమగ్ర ప్రణాళిక తో ముందుకు సాగాలని ఆదేశించారు. భూములపై మార్టిగేజ్ ప్రక్రియ సులభతరం చేయాలని సూచించారు. కౌలు రైతుల కార్డుదారులైన రైతులకు రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పంట రుణాలు మంజూరు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. సహకార బ్యాంకులు సభ్యత రుసుము చెల్లించిన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆమె సూచించారు. రైతులు, భూ యజమానులు పరస్పర అవగాహనతో వ్యవహరించి రుణాల మంజూరును సులభతరం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, సహకార బ్యాంకులు డి సి సి బి శాఖలు కౌలు రైతుల రుణాల మంజూరులో ముందుకు రావాలని సూచించారు. రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవ్వడానికి, వడ్డీ భారం తగ్గేందుకు సహకార రంగం కీలక పాత్ర పోషించాలన్నారు. అన్ని రుణాలు అర్హులకు మాత్రమే చేరేలా పర్యవేక్షణ జరగాలని తెలిపారు.
సహకార, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గౌతమి కోఆపరేటివ్ సూపర్ బజార్లో ఉన్న భూ సమస్యలపై వివరించారు. ఆ స్థలానికి సంబంధించిన లీజు ఒప్పందం, బకాయిలు, కోర్టు వ్యవహారాలు, ఆస్తుల రక్షణ చర్యలపై వివరించారు. ఆర్థిక నష్టం నివారించేందుకు, లీజు అమలులో లోపాలను పరిశీలించేందుకు సెక్షన్ 52 కింద తనిఖీ జరుగుతోందని అధికారులు తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం. వెంకట రమణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, జిల్లా పశు సంవర్ధక అధికారి టి. శ్రీనివాస రావు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ బాలకృష్ణ, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకేంద్ర బ్యాంకు అధికారులు సి ఈ వో లు మాధవి (ఏలూరు) ప్రవీణ్ కుమార్ (కాకినాడ) గౌతమి సూపర్ బజార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:**శంఖవరం మండలం నుంచి తుని జోన్ కి ఎటిఎమ్ఎ చైర్మన్ గా నియమితులైన కత్తిపూడి జనసేన నాయకుడు కరణం సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. వీరిని శంఖవరం మండలం జనసేవ అధ్యక్షులు గాబు సుభాష్,కొంతంగి అధ్యక్షులు శరణం జయబాబు కొత్తూరు అధ్యక్షులు తోకల కిరణ్,యు జె పురం అధ్యక్షులు జిలకర్ర గంగాధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కరణం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ బాధ్యతను సక్రమంగా విధిస్తానాని శక్తివంచన లేకుండా కష్టపడాతనాని తెలియజేశారు.

## జాతీయస్థాయి వుషూ పోటీలకు ఎంపికైన విద్యార్థి.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**జాతీయస్థాయి వుషూ పోటీలకు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన విద్యార్థి ఎంపికైనట్లు మాస్టర్ కే సత్తిబాబు తెలిపారు. వివరాలు ప్రకారం ఇటీవల రాజమహేంద్రవరం ఎస్ కే వి టి కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ గవర్నమెంట్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వుషూ పోటీలలో జొన్నాడ గ్రామానికి చెందిన కర్రీ నాగ సంతోష్ పాల్గొని 60 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి,అత్యంత ప్రతిభ కనపరిచారన్నారు.గ్రామంలో పదో తరగతి చదువుతున్న నాగ సంతోష్ ఈనెల 28వ తేదీన శ్రీనగర్ జమ్మూ కాశ్మీర్లో జరగబోయే జాతీయస్థాయి వుషూ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ మేరకు సోమవారం గ్రామ టీడీపీ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను),గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) కలిసి గెలుపొందిన విద్యార్థిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి గత పది సంవత్సరాలనుంచి మార్షల్ ఆర్ట్స్ ద్వారా జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్న మాస్టారుకు, విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, అలాగే చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ సూర్య తేజ రెడ్డి, కోచ్ పి నాని బాబు పాల్గొని అభినందించారు.

## బస్టాండ్ రిక్షా స్టాండ్ లో...

## మున్సిపాల్టీ తొలగించిన రిక్షా స్టాండ్ బోర్డు తిరిగి ఏర్పాటు...

- రిక్షా కార్మికుల కు అన్యాయం జరిగితే సహించం.
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.
- మెప్మా స్టాల్ తొలగింపు.




**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 13 :** ఎన్నో ఏళ్ళుగా ఇక్కడే రిక్షా స్టాండ్ ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారని ఇటీవల కమిషనర్ టీవీ రంగారావు తమ షెల్టర్ కు వున్న బోర్డు అన్యాయంగా తొలగించారని రిక్షా కార్మికులు వాపోయారు. మండపేట బస్ స్టాండ్ లో గతంలో అప్పటి డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్ రిక్షా కార్మికుల కోసం షెల్టర్ నిర్మించాలని మునిసిపల్ సాధారణ నిధులు రూ 9.70 లక్షలు కేటాయించి శంఖుస్థాపన చేశారు. 2022 మే 5 న ఈ షెల్టర్ ను మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రారంభించారు. ఆ బోర్డు పై మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో తో బాటు వైసిపి నాయకులు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఫోటోలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో ఇటీవల మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఆ బోర్డు ను తొలగించారు. రిక్షా యూనియన్, ఏం అర్ పి ఎస్ నాయకులు ధూళి జయరాజు, కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ నేతృత్వంలో ఆందోళన చేశారు. కమీషనర్ ను కలిసి ఎక్కడి నుండి బోర్డు తీసేసారో అదే చోట బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షం లో ఆందోళన కు దిగుతామని హెచ్చరించారు. అయినప్పటికీ మున్సిపాల్టీ అధికారులు పట్టించుకోలేదు.పైగా అక్కడ స్టాండ్ లో మెప్మా స్టాల్ ఏర్పాటు చేశారు. దీంతో కార్మికులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను ఆశ్రయించారు. సోమవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు మీడియా తో కలిసి బస్ స్టాండ్ కు చేరుకున్నారు. కార్మికుల తో కలిసి ఆ బోర్డు ను యధాస్థానం లో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట మున్సిపాల్టీ లో దౌర్జన్యం పెరిగిందని విమర్శించారు. రిక్షా కార్మికులు ఎండ వాన కు ఇబ్బందులు పడుతున్నారని

పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇక్కడ షెల్టర్ కు శంకుస్థాపన చేశారన్నారు.తను ప్రారంభించామని చెప్పారు. జగన్ పేరిట ఉన్న ఈ బోర్డు తొలగించ వద్దని కమీషనర్ కు ఒకటికి రెండు సార్లు చెప్పినా పట్టించుకోలేదని విమర్శించారు. గత ముఖ్య మంత్రి వున్న ఫోటో బోర్డు తొలగిస్తే, గతం లో పనిచేసిన ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి బోర్డ్ లు ఉన్న అనేక అభివృద్ధి కట్టడాలు ఉన్నాయని వాటిపై వారి ఫోటోలు కూడా తొలగిస్తారా అంటూ ప్రశ్నించారు. బోర్డు లో జగన్ ఫోటో అధికారులకు అభ్యంతరం అనుకుంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో పెట్టుకోవాలని అంతే కానీ రిక్షా కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇపుడు ఇక్కడ బోర్డు తను ఏర్పాటు చేశానని, తీస్తే జరిగే పరిణామాలకు కమీషనర్ బాధ్యత వహించాల్సివుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు వస్తు ఉంటాయి, పోతూ ఉంటాయని పేర్కొన్నారు.

ఈ నేపద్యంలో కార్మికులు బోర్డు ను యధాస్థానం లో ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న మెప్మ స్టాల్ ను కార్మికులు తొలగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, టౌన్ వైసిపి అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, పిల్లా వీరబాబు,జెడ్పీటీసీ కుడిపూడి రాంబాబు, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, కౌన్సిలర్ లు మెండు బాపిరాజు, జొన్నపల్లి సత్తిబాబు, మందపల్లి రవికుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు,రిక్షా స్టాండ్ కార్మికులు చాపల సత్తయ్య,ఏడిద ఏసు, ఉదుర్తి పెంటయ్య, వేమగిరి దావీదు,కవులూరి రాంబాబు, వైసిపి నాయకులు ముమ్మిడివరపు బాపిరాజు,నాగుల పల్లీ రామకృష్ణ, చిన్ని గంగాధర్, టెకీముడి శ్రీనివాస్, యారమాటి వెంకన్న బాబు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కళాశాల బస్సును ఢీకొన్న బొలెరో వాహనం



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 13** :నియోజకవర్గంలోని దేవరపల్లి గ్రామ శివారులో రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాల య్యాయి.దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల ప్రకారం కళాశాల విద్యార్థులతో వెళ్తున్న బస్సును నిత్యవసర వస్తువులతో వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో బస్సులోని ఆరుగురు విద్యార్థులతో పాటు బొలేరో డ్రైవర్ క్లీనర్లకు తీవ్ర గాయాలయ్యాయి.వీరిలో కొందరిని దేవరపల్లి,గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు.మరి కొందరిని మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తీసుకుని వెళ్లారు.అయితే సంఘటన ప్రదేశానికి చేరుకున్న ఎస్సై సుబ్రహ్మణ్యం ప్రమాదానికి గల కారణాలను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేలుడు బాధిత కుటుంబ లను ఆదుకోవాలి.

- తక్షణమే పరిహారం చెల్లించాలి.
- దుర్ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.
- రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.

**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 13 :**మండపేట నియోజక వర్గం రాయవరం మండలం కొమరిపాలెం శివారు వి సావరం లో ఇటీవల జరిగిన బాణాసంచా పేలుడులో పదిమంది మృతి చెందారని వారికి వారి కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం సహాయం అందించాలని రాష్ట్ర సబ్ ఆర్డినరీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ మండపేట నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ తోట త్రిమూర్తులు డిమాండ్ చేశారు. మండపేట విజయలక్ష్మి నగర్లోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా రాష్ట్ర హెూం శాఖ మంత్రి ఎమ్మెల్యేలు ఘటన సంఘానికి చేరుకొని హంగామా చేశారన్నారు. అయితే 24 గంటల లోపు నష్టపరిహారాన్ని ప్రకటించాల్సి ఉండగా దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు. మృతులను కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అనుకుంటే రాత్రికి రాత్రి జీవోలు విడుదల చేసే పరిస్థితి ఉందన్నారు. కాగా ఘటన గడిచి రోజులు గడుస్తున్న ఇప్పటికీ నష్టపరిహారం ప్రకటించకపోవడాన్ని తప్పుపట్టారు. కొమరిపాలెం శ్రీ లక్ష్మి గణపతి ఫైర్ వర్క్స్ నిర్వాహకులు 60 ఏళ్లుగా బాణాసంచా పరిశ్రమ లైసెన్స్ లు కలిగి నిర్వహిస్తున్నారని అయినప్పటికీ అనుకోని ప్రమాదం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. కాగా బాణాసంచా పరిశ్రమకు సంబంధించి అనుమతులు ఇచ్చేటప్పుడు నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందన్నారు. ఇటువంటి ఘటన లు పునరావృత్తం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. నిర్వాహకులతో ఇన్సూరెన్స్ చేయించే బాధ్యతను అధికారులు చేపట్టి వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మనిషి ప్రాణం తీసుకురాలేమని కనీసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం ముందు ఉండాలని పేర్కొన్నారు. ఆర్థిక సహాయం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, వైసిపి పట్టణ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, పిల్ల వీరబాబు, మందపల్లి రవికుమార్, జొన్నపల్లి సత్తిబాబు, తణుకు అశోక్, యరమాటి వెంకన్న బాబు, టి పుల్లేశ్వరరావు కుడిపూడి రాంబాబు, నాగులపల్లి రామకృష్ణ, చిన్ని గంగాధరం, టేకుమూడి శ్రీనివాస్, కొడమంచిలి భాస్కర్ రావు, ముమ్మిడివరపు బాపిరాజు తదితరులు ఉన్నారు.



## నకిలీ మద్యంపై నిలదీసిన నేతలు

### కొత్తపేటలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన






**కొత్తపేట,పెన్ పవర్, అక్టోబరు13:**రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న నకిలీ మద్యం తయారీ, విక్రయాలను ఖండిస్తూ సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో నిరసన కార్యక్రమం జరిగింది. మాజీ అమూడా చైర్మన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో కార్యకర్తలు "నారా వారి సారా మాకొద్దు బాబోయ్" అంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు పాటి శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

గొల్లపల్లి డేవిడ్ రాజు నివాసం నుండి ప్రారంభమైన ర్యాలీ ఎక్సైజ్ కార్యాలయం వరకు చేరి, అక్కడ ఎక్సైజ్ సిఐకి వినతిపత్రం అందజేశారు. నకిలీ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ నూతన జాతీయ అధ్యక్షుడిగా చంటి గురు స్వామి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్ 13:**అయ్యప్ప భక్తుల సేవే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ నూతన జాతీయ అధ్యక్షుడిగా చంటి గురు స్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో సోమవారం ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు రుద్ర కోటేశ్వరరావు, పైలా ఆది మోహన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. "అందరి బంధువులు అయ్యప్ప సేవకులు" టీమ్ సభ్యులు బొల్లు గంగాధర్, గుగ్గిలపు శ్రీనివాస్, బర్రె నూకరాజు, సమ్మిటి అమ్మిరాజు, జయరావు, దాడి పుత్రయ్య, రామకుర్తి సత్యరాజా తదితరులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ద్వారా ప్రారంభించబోయే మహా అన్నదాన పోస్టర్లను ఆవిష్కరించారు. నవంబర్ 16 నుండి జనవరి 20 వరకు శబరిమలై యాత్రలో ఉన్న స్వాములకు పంబ వాలీ వద్ద ఉచిత అన్నదానం, వైద్యం అందించనున్నట్లు తెలిపారు. చంటి గురు స్వామి మాట్లాడుతూ "అయ్యప్ప భక్తులకు దీక్ష సమయంలో అవసరమైన సహాయం అందించడమే ట్రస్ట్ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## గిరిజనేతరుల అక్రమకట్టడాలను తొలగించాలి.

- నాయకపోడుసంఘం జిల్లాఅధ్యక్షులు చిక్కాలబాలకృష్ణ,
- పీసాకమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పాండురాజు వి. సూరిబాబు





**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.13:**మండలంలోని రేఖపల్లితహసీల్దార్,సరస్వతికు సోమ వారం పీసాకమిటీ అధ్యక్ష కార్యదర్శులు చిక్కాల బాలకృష్ణ,సారాపాండురాజు,వేటకానిసూరిబాబు,గ్రామ పెద్దలుఆధ్వర్యంలో భూసమస్యలతో కూడిన వినతి పత్రాన్నిఅందజేశారు.ఈ సందర్భంగా ఆదివాసీనాయ కపోడు సేవాసంఘం జిల్లాఅధ్యక్షులు చిక్కాలబాల కృష్ణ,రేఖపల్లి పీసాకమిటీ అధ్యక్ష కార్యదర్శులు సారా పాండురాజు,వేటకాని సూరిబాబు,మాట్లాడుతూ1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,గ్రామకంఠం భూముల్లో కట్టిన అక్రమకట్టడాలను వెంటనే తొలగిం చాలని,రేఖపల్లిగ్రామంలో వెలసియున్న కోటమైసమ్మ అమ్మవారిఆలయ ప్రాంగణంపరిధిలోని చుట్టూప్రక్కల వెనక భాగంలోఉన్న పెద్దపెద్ద వృక్షాల నుజెసిబి.మిషన్,తో వాటిని తొలగించి,ఆభూమినిచదునుచేసి గ్రామకంఠ భూమిలను,ప్రభుత్వభూములను ఇటీవలకాలంలో కొంతమంది గిరిజనేతరులు ఆక్రమించుకుంటూ గృహాలు స్థలాలుగావిభజించి ఒక్కొక్కస్థలం లక్షరూపాయలకు అమ్ముకుంటూఆక్రమాలకు పాల్పడుతున్నారని,గ్రామ కంఠంభూముల్లో అక్రమకట్టడాలుకట్టిన గిరిజనేతరుల పైఎల్.టి.ఆర్.కేసులు నమోదుచేసి గ్రామకంఠం భూము లను, ప్రభుత్వభూములుకూడా కాపాడాలని,మండల సంబందిత అధికారులనుకోరారు.రేఖపల్లి గ్రామకంఠం భూములను,ప్రభుత్వభూములనుగుర్తించి,సర్వే చేసి గృహాలకుస్థలాలు లేనినిరుపేద గిరిజనులకుగృహము నకు స్థలాలుఇవ్వాలని,ప్రభుత్వఅధికారులను కోరారు. వినతిపత్రంఇచ్చిన వారిలో గ్రామపెద్దలు బేతి సారాయ్య, వెటకానిరాముడు,మాజీ సర్పంచ్,బేతి నాగేశ్వరావు,కొట్టి ముత్యాలరావు,వీర్ల శ్రీనివాసరావు,బేతిరాజు,బేతినరసిం హారావు,గంగులనాగేశ్వరావు,వేటకానిబాలు,నూతి దినేష్, బేతి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పలువురుకి పరామర్శ....



**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 13:**మాతృవియోగం తో బాధపడుతున్న కపిలేశ్వరపురం వైస్సార్సీపీ నాయకులు కొరిపెళ్ల సుబ్బారావు ను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పరామర్శించారు. కపిలేశ్వరపురం వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం నిడసనమెట్ట గ్రామంలో సతీ వియోగంతో బాధపడుతున్న శ నక్కాయల త్రిమూర్తులు ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు,పార్టీ మండల అధ్యక్షుడు గూటం సత్య నారాయణ,కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్,ఐ టి వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు,పార్టీ ప్రెసిడెంట్ కట్టా మురళి కృష్ణ,ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు,పిప్పర సంపత్ రావు,ప్రచార కమిటీ కన్వీనర్ వంగా శ్రీనివాస్,సొసైటీ మాజీ చైర్మన్ పెంటపాటి వెంకన్నబాబు,జిల్లా కార్యదర్శి మరివాడ సూరిబాబు,పార్టీ కమిటీ మెంబర్ పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17 నుంచి రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

- జిల్లాలో 221 కొనుగోలు కేంద్రాలు సిద్ధం
- కలెక్టరేట్ లో కలెక్టర్ కీర్తి చేకూరి , జె సి వై మేఘా స్వరూప్ కరపత్రాలు ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 13**
తూర్పుగోదావరి జిల్లాలో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళు ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. జిల్లాలో మొత్తం 221 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ సంయుక్త కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలియ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణ , ధాన్యం కొనుగోలు విధానం, కనీస మద్దతు ధర , నాణ్యతా ప్రమాణాలు సిబ్బంది బాధ్యతలపై రైతులకు అవగాహన కరపత్రాలను కలెక్టర్ కీర్తి చేకూరి, సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, “ఏ రైతు కూడా కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంటను అమ్మాల్సిన అవసరం లేదన్నారు. దళారులు, మధ్యవర్తులు లేకుండా రైతులు తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు ద్వారా మాత్రమే విక్రయించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామని తెలిపారు. 17 వ తేదీన ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ -పంటలో నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు జరుగుతుందనీ వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్ (1967 / 8309487151) ను సంప్రదించవచ్చునని సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు.

**రైతన్నలకు విజ్ఞప్తి:**
రైతన్నలు నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా తమ ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలి. ఆర్ ఎస్ కే నుంచి జారీ చేసిన కూపన్ ఆధారంగా ధాన్యం సేకరణ జరుగుతుంది. ధాన్యం విక్రయించిన తర్వాత మిల్లర్‌ను సంప్రదించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం జమ చేసే మొత్తమంతా నేరుగా రైతు ఖాతాలో జమ అవుతుంది. ఎవరికైనా సమస్యలు, ఆలస్యం లేదా ఫిర్యాదులు ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1967 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 8309487151 ను సంప్రదించవచ్చు. ఖరీఫ్ సీజన్ 2025%-%26కు గ్రేడ్ ‘ఏ’ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ. 2369 క్వింటాల్‌కు నిర్ణయించబడింది.
రైతు సేవా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి దశలో నాణ్యతా పరీక్షలు ఖచ్చితంగా చేయాలి. రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వడంలో విఫలమవకూడదు. కూపన్లు, షెడ్యూల్ వివరాలు, చెల్లింపులు రవాణా సదుపాయాలు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలి. ధాన్యం కొనుగోలు రికార్డులు, చెల్లింపుల వివరాలు ఆర్ ఎస్ కే ల వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ టి సీతారామమూర్తి, జిల్లా పౌర సరఫరా అధికారి వి పార్వతి, జిల్లా మేనేజర్ (సి ఎస్) బి గణేష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 13:**ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతోందని ఆలమూరు ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు ప్రకృతి సేంద్రీయ ఎరువులతో పండించిన ఆకుకూరల, ప్రకృతి బియ్యం, బొప్పాయి వంటి క్షేత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సర్వసభ్య సమావేశం అనంతరం అధికారులు ప్రకృతి సేద్యంతో పండించిన పంటలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతం పెరిగే తీరును, పురుగుల సమస్య తగ్గే విధానాన్ని, రైతులకు లభిస్తున్న ఆర్థిక లాభాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను ప్రోత్సహిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింత విస్తరించడానికి సలహాలు సూచనలు అందించారు. అనంతరం రైతులు పండించిన పంటలను అధికారులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు,ఎంపీడీవో ఏ రాజు, ఎంఈఓ బి అప్పాజీ, ఏవో బి మినా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,రైతులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు ఉడతా అప్పారావుకు పలువురు పరామర్శ.



**కిర్లంపూడి,పెన్ పవర్,అక్టోబర్13:**సీనియర్ పాత్రికేయుడు,కిర్లంపూడిప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావుకు సోమవారం పలువురు పరామర్శించారు.అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకాలమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న కిర్లంపూడి మాజీ సొసైటీ చైర్మన్ చదలవాడ బాబి సోమవారం పరామర్శించి అప్పారావు కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.సోమవారం పరామర్శించిన వారిలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ మెంబర్ చదరం చంటిబాబు,టిడిపి నాయకులు కాళ్ళ వెంకటేష్,తోపాటు ఉమ్మిడిశెట్టి సత్తిబాబు,కూరగాయలు చిన్నా,పలువురు ప్రజాప్రతినిధులు,అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపన్ని తెలియజేసారు.

# కోరుకొండలో దీపావళి సిండికేట్ల హవా..

ప్రజలకు భారీ రేట్లు కు దీపావళి సామాన్లు..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 13:** మండల కేంద్రమైన కోరుకొండలో దీపావళి షాపులు సిండికేట్లుగా ఏర్పాటు చేసుకుని ప్రజలకు అధికరేట్లకు అమ్మకం చేపడుతున్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులు కూడా సరిగ్గా ఇవ్వకపోవడం గతంలో జరిగిందని ఈసారైనా సిండికేట్లకు అవకాశం ఇవ్వకూడదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఒక వ్యక్తి ఈ వ్యవహారాన్ని చేపట్టేవారు ప్రతి అధికారికి డబ్బులు ఇచ్చానని బహిర్గతంగా చెప్పేవారు.ఇప్పటికైనా అధికారులు ఆ వ్యక్తిని దూరం పెట్టాలని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 13:**కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు జుత్తుక వీరలక్ష్మి, గరికపాటి సత్తిబాబు, కుటుంబాలకు దోసకాయపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అమ్మాజీ వారి బృందం నేరుగా బాధితులు దగ్గరకు వెళ్లి అక్కడున్న పరిస్థితులను చూసి టీచర్స్ అందరూ చలించిపోయారు బాధిత కుటుంబ సర్వం కోల్పోయామని కన్నీటి పరిమితమయ్యారు టీచర్స్ వారిని ఓదార్చి పదివేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేసి వారి కుటుంబాలను ధైర్యపరిచారు. బాధితులు సహాయం చేసిన స్కూల్ ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాకినాడ కమిషనర్ భావన ఐఎఎస్‌కు ఘన వీడ్కోలు

ఉద్యోగులు, అధికారుల సహకారం మర్చిపోలేనిదంటూ స్పందన



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 13:**
కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్గా విధులు నిర్వహించిన భావన కు సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బాపట్లకు జాయింట్ కలెక్టర్గా బదిలీ అయిన ఆమెకు అధికారులు, సిబ్బంది సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కమిషనర్ టి.కే. సుధాకర్ అధ్యక్షత వహించారు. ఎస్.ఇ. పి. వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, టిపిఆర్వో శైలజా, ఎ.ఇ. లచ్చరావు తదితరులు మాట్లాడారు. కమిషనర్ భావన ఐఎఎస్‌తో కలిసి పనిచేయడం ద్వారా పరిపాలనా నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం లభించిందని, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కమిషనర్ భావన ఐఎఎస్ మాట్లాడుతూ ం “కాకినాడ కార్పోరేషన్‌లో కమిషనర్గా 15 నెలలు పనిచేయడం చాలా సంతృప్తికరమైన అనుభవం. ఉద్యోగులు, అధికారులు అందించిన సహకారం వల్ల బాధ్యతలను ఒత్తిడి లేకుండా నిర్వహించగలిగాను. ఇప్పుడు నగరపాలక సంస్థలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేస్తుండటం సంతోషకరం. ప్రతి ఉద్యోగి తన విధిని నిబద్ధతతో చేస్తే ఎవరికి భయం అవసరం ఉండదు,” అని పేర్కొన్నారు.అలాగే, ఎవరి పట్ల వ్యక్తిగతంగా కోపం లేదని, వృత్తి పరమైన క్రమశిక్షణకోసం మాత్రమే కఠినంగా వ్యవహరించానని ఆమె స్పష్టం చేశారు.తరువాత సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి, శాలువా కప్పి కమిషనర్ భావన ఐఎఎస్‌ను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం నాయకులు, సచివాలయ సిబ్బంది, విభాగాధిపతులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం నిర్మూలనపై వైసిపి వినూత్న పోరాటం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెందుర్తిలో హోరాహోరీ ఉద్యమం






**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 13 :** రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిపోతున్న నకిలీ మద్యం మాఫియా పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి గళం వినిపిస్తోంది. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పెందుర్తి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో ఒక సమర్థవంతమైన ఉద్యమానికి నాంది పలికింది. దుర్గానగర్ లో గల ఎక్సైజ్ %ఉ% ప్రోహిబిషన్ స్టేషన్ కు నాయకులు వెళ్లి, పెందుర్తి ఎక్సైజ్ ఎస్ఐ జి. శ్రీనివాసరావుకి ప్రత్యేక వినతిపత్రం అందజేసారు. నకిలీ మద్యం వ్యాప్తిని అరికట్టాలని, దీనివల్ల పేద ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ నారావారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయి, నేతల అండదండలతో నకిలీ మద్యం తయారీ కేంద్రాలను ఒక్క కథానాయకుల ‘కుటీర పరిశ్రమలగా మార్చేసింది. పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. పరవాడ మండలంలో ఇటీవలే భారీగా నకిలీ మద్యం డంప్ పట్టుబడిన ఘటన దీనికి తార్కాణమని పేర్కొన్నారు. స్థానిక నేతల అండతో బెల్ట్ షాపులు పెచ్చుమీరిన మోతాదులో నడుస్తున్నాయనీ, వీటిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో రాష్ట్ర ఎస్ఇసి సభ్యులు శరగడం చిన్న అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గండి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవి సాంబతో పాటు పలువురు వార్డు అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులు, మండల, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు. ఇది ఒక ఐక్యపూర్వక ఉద్యమంగా మలచడం గమనార్హం. ఈ కార్యక్రమం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, నకిలీ మద్యం లాంటి సమస్యలపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్న హెచ్చరికను స్పష్టంగా ఇచ్చింది. ప్రజల ఆరోగ్య భద్రతకే కాదు, సమాజ శాంతి భద్రతలకూ ముప్పుగా మారిన ఈ మాఫియా మీద పట్టు సాధించేందుకు పాలకుల కళు తెరవాలని పార్టీ నేతలు కోరుతున్నారు. ఈ ఉద్యమం ఒకసారి శాసనసభ్యుల స్థాయిలో కాక, గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రజల జీవితాలకు పట్టిన విషమాన్ని అడ్డుకునే సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. రాజకీయ విమర్శలకన్నా మానవీయ కోణంలో ఇది సమాజానికి అవసరమైన ఉద్యమంగా నిలవాలి.

# కుమ్మరి మట్టి సమస్య పరిష్కరించండి- కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ వినతి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్ 13:**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కుమ్మరి వృత్తిదారులు ఎదుర్కొంటున్న మట్టి సమస్యను పరిష్కరించాలంటూ ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పే. రేపి ఈశ్వర్ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాను సోమవారం కోరారు.
మండలంలోని పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఈశ్వర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కుమ్మరి వృత్తిదారులు కుండల తయారీకి అవసరమైన మట్టిని ట్రాక్టర్‌కు ?7,000 చెల్లించి కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని, ప్రభుత్వం మట్టిని ఉచితంగా ఇవ్వాలని జారీ చేసిన జీవో అమలు కానట్లుగా ఉందని వివరించారు.
ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వర్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించగా, ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కూడా కార్పొరేషన్ డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణను సన్మానించారు. కుమ్మరి వృత్తిదారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వృత్తిదారులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాల కల్పనకు చర్యలు -కలెక్టర్ షణ్మోహన్

## విద్యార్థుల కోసం అధికారులందరూ సమన్వయంతో పని చేయాలంటూ సూచనలు






**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 13:**జిల్లాలోని సాంఘిక, గురుకుల, వెనకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ వసతి గృహాలు మరియు కేజీబీవీ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులు ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మానీషా, సాంఘిక, గురుకుల, వెనకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ, కేజీబీవీ వసతి గృహాల అధికారులు, రెవెన్యూ, హౌసింగ్, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, ఏపీఈడబ్ల్యుఐడీసీ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వసతి గృహాల క్షేత్రస్థాయి అధికారులు కూడా హాజరయ్యారు.జిల్లాలో ఉన్న సుమారు 88 సంక్షేమ వసతి గృహాల ప్రస్తుత పరిస్థితులు, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, “వసతి గృహాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన సదుపాయాలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదు. ప్రతి నియోజకవర్గ ప్రత్యేక అధికారి వారానికి ఒకసారి తమ పరిధిలోని వసతి గృహాల్లో భోజనం నాణ్యతను తనిఖీ చేయాలి,” అని తెలిపారు.అలాగే తహసీల్దార్, ఎంపీడీవో, వైద్య ఆరోగ్యం, విద్యుత్ శాఖల అధికారులు తమ పరిధిలోకి వచ్చే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ నివేదిక సమర్పించాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, తాగునీరు, అప్రోచ్ రోడ్లు, కాంపౌండ్ వాల్‌లు, విద్యుత్ కనెక్షన్లు, ఆర్‌ఓ ప్లాంట్ల వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో ఉన్న వసతి గృహాలను సంబంధిత మున్సిపల్ కమిషనర్లు స్వయంగా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ప్రతిపాదించిన పనులు, వాటి పురోగతి, కొత్తగా గుర్తించిన అవసరమైన పనుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, బీసీ సంక్షేమ అధికారి ఎం. లల్లి, గురుకుల పాఠశాల సమన్వయకర్త కుమారి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, డీఈవో పి. రమేష్, ఎస్ఎస్ఏ ఏపీవో పి. వేణుగోపాలరావు, కాకినాడ మున్సిపల్ ఏడీసీ కేపీ. సుధాకర్, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ వెంకటరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా 8వ రోజు రిలే నిరాహారదీక్ష కొనసాగిస్తున్న కాఫీ తోటల రైతులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలసలో జాతీయ రహదారి నిర్మాణం పేరుతో తమ తోటల భూములను కోల్పోతున్న కాఫీ రైతులు ఎనిమిదో రోజు కూడా రిలే నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు. ఆదివాసీ గిరిజనులైన ఈ రైతులు, పెదవలస - చాపరతిపాలెం గ్రామాల నుంచి దీక్షలో పాల్గొంటున్నారు. భారీ వర్షం కురుస్తున్నా కూడా రైతులు దీక్షను ఆపకుండా, శాంతియుతంగా తమ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు ఉన్న భూముల్లో ఉన్న కాఫీ తోటలు నశించిపోతున్నాయని, తమ జీవనాధారం కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం ఇప్పటికీ వారి సమస్యపై గమనించకపోవడాన్ని రైతులు తీవ్రంగా విమర్శించారు. “వర్షాన్ని కూడా లెక్కచేయకుండా దీక్ష కొనసాగిస్తున్నాం. మా తోటల్ని, మా హక్కులను కాపాడుకునేందుకు చివరి వరకు పోరాడతాం. ప్రభుత్వం మా బాధను గుర్తించి తక్షణమే స్పందించాలని కోరుతున్నాం,” అని దీక్షలో పాల్గొన్న ఓ మహిళా రైతు పేర్కొన్నారు.రైతులు తమ శాంతియుత పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నా, సంబంధిత అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన హామీ రాకపోవడం రైతుల్లో ఆందోళనకు గురిచేస్తోంది.తమ సమస్యను అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు గమనించి తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## దేవరాజు సింహాచలం పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంవిఆర్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన దేవరాజు సింహాచలం (మాజీ సర్పంచ్ దేవరాజు పద్మ యొక్క మామ) ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు మరియు అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరణించిన వారి నివాసానికి చేరుకుని, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యులు మచ్చల మత్యరాజు, మండల ప్రధాన కార్యదర్శి పాంగి చంద్ర రావు,ఆర్టీఐ విభాగం అధ్యక్షులు సోబోయి రామూర్తి, మండల కార్యదర్శి దేవరాజు ఉదయ్ భాస్కర్, దేవరపల్లి పంచాయితీ వైసీపీ అధ్యక్షులు కుమ్మరి రామలింగం, పసుపు లేటి సోమేశ్, గడుతూరి అప్పారావు, లకే రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులకు అవగాహన సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 13**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాన్ని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిబాబు పలు ముఖ్యమైన అంశాలపై సహాయకులను మార్గనిర్దేశనం చేశారు. ముఖ్యంగా ఈ-పంట నమోదు విధానం,ఎరువుల సరఫరా పరిస్థితి,చోడి ప్రొక్యూర్మెంట్ ప్రక్రియ,వరి పంటలో చీడపీడల నివారణ చర్యలు అంశాలపై సమగ్రంగా వివరించారు.వరి పంటలో ఇటీవలి రోజులుగా అగ్గితెగులు అక్కడక్కడా కనిపిస్తున్నట్టు గుర్తించామన్నారు. రైతులు ట్రైసైక్లోజోల్ అనే ఔషధాన్ని సకాలంలో పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, పాముపోడి తెగులు నివారణకు హెక్షకొనజోల్ మందును ఉపయోగించవలసిందిగా తెలిపారు.ఈ సమావేశం ద్వారా గ్రామస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు ప్రస్తుత సీజన్‌కు అవసరమైన సాంకేతిక సమాచారం అందించబడింది. రైతులకు తక్షణమే ఈ విషయాలను తెలియజేసి పంటలను రక్షించే చర్యలు తీసుకోవాలని గిరిబాబు సూచించారు.

## 16న సర్వసభ్య సమావేశం - ఎంపీడీవో



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 13.**ముంచంగిపుట్టు మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము ఈనెల 16వ తేదీన ఉదయం 11 గంటల నుండి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు తెలిపారు. మండలంలో గల అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రజా ప్రతినిధులు హాజర అవ్వాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు డ్రగ్స్ పై వచ్చే అనర్థాలపై అవగాహన...!

### విద్యార్థులకు కొయ్యూరు సీఐ శ్రీనివాస్ హితబోధ




**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్: 13** : పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని విద్యార్థులకు డ్రగ్స్ పై వచ్చే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలుర (2) లో విద్యార్థులకు డ్రగ్స్ పై వచ్చే అనర్థాలు కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా కొయ్యూరు సీఐ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థి ఈ దశలో చెడు మార్గాలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసిస్తే తనను తాను తీర్చిదిద్ది కోవడంతో పాటు దేశ అభివృద్ధిలో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తాడు , విద్యార్థి గంజాయి అనే మహమ్మారిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం ఎన్ డి పి ఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు, గంజాయ్ సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు, వాట్సాప్ నెంబర్ 89 77 78 1972 కు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఈగల్ టీం ఇన్స్పెక్టర్ ఎస్ నారాయణ రావు, మంప ఎస్సై శంకర్ రావు, పాఠశాల హెచ్ఎం బాలమురళీకృష్ణ, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం ప్రాణాలు తీస్తోంది

### సీబీఐ విచారణకు డిమాండ్ చేసిన వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13 :** రాష్ట్రంలో కల్తీ మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై మాజీ ఎమ్మెల్యే, వైఎస్ ఆర్‌సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం జగదాంబ జంక్షన్ వద్ద వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టి, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.

వాసుపల్లి మాట్లాడుతూ, మద్యంలో మిథనాల్ 7 శాతం వరకు కలిపి, ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. దీనివల్ల మందుబాబుల్లో చూపు పోవడం, ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. “కూటమి ప్రభుత్వం నిజంగా నిర్దోషి అయితే, కల్తీ మద్యం కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించాలి” అని ఆయన డిమాండ్ చేశారు.పవన్ కళ్యాణ్‌పై కూడా వాసుపల్లి విమర్శలు గుప్పించారు. “ప్రతి పనికీ వంద రోజులు సమయం కావాలని చెబు తున్న పవన్ కళ్యాణ్, మిథనాల్ మద్యం వల్ల చనిపోతున్న యువకుల ప్రాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మందు బాబుల్లో పవన్ అభిమానులు కూడా ఉన్నారు. వందేళ్లు బత కాల్సిన యువకులు 20,25 ఏళ్లకే చనిపోతు న్నారు అని ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఇంకా మాట్లాడుతూ, గత వైఎస్ఆర్‌సీపీ ప్రభు త్వ కాలంలో 40 వేల బెల్ట్ షాపులను మూసివే శామని, ఆ నిర్ణయం వల్ల మద్యం నియంత్రణలో ఉందని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం రావడంతో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరిగి పోయాయి. ఎమ్మెల్యేలు ఒక్కో బెల్ట్ షాప్ కోసం ?9 లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం మత్తులో హత్యలు, అత్యాచారాలు పె రిగిపోయాయి.బాధిత కుటుంబాలకు ఎవరూ ది క్కుకావడం లేదు అని వాసుపల్లి మండిపడ్డారు.

ఈ నిరసనలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షు లు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆ ర్‌సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ లో ఎంపిక అయిన ఉపాధ్యాయులు జాయిన్...!



### జాయినింగ్ రిపోర్ట్స్ అందించిన ఎంఈఓ రాంబాబు

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ :13:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులు సెలెక్ట్ అయిన వారు విధుల్లో చేరారు. సోమవారం ఈ సందర్భంగా ఎంఈఓ రాంబాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎంపీపీ ఎస్ -12, ట్రైబల్ వెల్ఫేర్ -12 మంది ఉపాధ్యాయులు జాయిన్ అయినట్లు ఆయన తెలిపారు. ఈ 24 మందికి జాయినింగ్ రిపోర్టు అందజేసి విధుల్లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఆయన కోరారు.

## తూర్పు కాపు సేవసంఘం ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు.

### ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక పెన్ పవర్ అక్టోబర్ 13**
జివియంసి 87వ వార్డ్ పరిధిలో తూర్పు కాపు సేవసంఘం వారితో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో. దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించరని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రగడ దానయ్య, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జీవి రమణ, సుందర్ సునీల్, గ్రామ ప్రజలు,90 ప్లస్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో విధుల్లోకి 46 మంది నూతన ఉపాధ్యాయులు- మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 13.** ముంచంగిపుట్టు మండలంలో మెగా డీఎస్సీ ద్వారా వచ్చిన 46 మంది ఉపాధ్యాయులు సోమవారం నూతనముగా విధుల్లోకి చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలో 46 మంది ఉపాధ్యాయులు నూతనంగా విధుల్లోకి చేరారన్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు లేని పాఠశాలలో ఖాళీ ఉన్న పోస్టులు అన్ని భర్తీ అయ్యాయి అన్నారు. నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించినట్లు ఎంఈఓ తెలిపారు.


Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com